
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



కాకినాడ | సంపుటి:01 | సంచిక:85 | గురువారం | ఏప్రిల్ 10, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమిపూజ







ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాజధాని అమరావతిలోని వెలగపూడిలో సీఎం చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, ఆయన అర్థాంగి బ్రాహ్మణి, వారి కుమారుడు దేవాంశ్ భూమిపూజలో పాల్గొన్నారు. అన్ని కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోను నారా లోకేశ్ తన యూట్యూబ్ చానల్ లో అప్ లోడ్ చేశారు. చంద్రబాబు రాజధాని ప్రాంతంలోని వెలగపూడిలో సొంతంగా 5 ఎకరాల స్థలం కొనుక్కున్నారు. సచివాలయం వెనుక ఉన్న ఈ-9 రహదారికి పక్కనే ఈ స్థలం ఉంది. ఓ రైతు నుంచి ఈ స్థలం కొనుగోలు చేశారు.

అయితే, ఈ ప్రతిష్ఠాత్మకమైన ఇంటి నిర్మాణ బాధ్యతను ఏ సంస్థకు అప్పగించారనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ కీలకమైన ప్రాజెక్టును ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది.

సచివాలయం వెనుక E9 రహదారి పక్కన 1,455 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ జి ప్లస్ 1 భవనం డిజైన్, నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ పర్యవేక్షించనుంది. ఏడాదిలోపు ఈ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షిస్తారని సమాచారం.

ఇప్పటికే హైదరాబాద్, నారావారిపల్లెలో నివాసాలు కలిగి ఉన్న చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్ర రాజధాని అమరావతిలో సొంతిల్లు నిర్మించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా, కుప్పంలో కూడా ఆయన మరో నివాసాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం.



ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ గతంలో చేపట్టిన పెద్ద ప్రాజెక్టుల అనుభవం దృష్ట్యా, చంద్రబాబు తన కొత్త ఇంటి నిర్మాణ బాధ్యతలను వారికి అప్పగించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో ఈ నిర్మాణానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి.



# అంతా జగన్నాటకమే..

## - హెలికాప్టర్ వివాదంపై హోం మంత్రి

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:-
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలైందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరిస్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు.

మిగతా 2లో

# రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి



**-పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి**
**-ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పన్నుఎగవేతలు ఉండకూడదు :మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు.

మిగతా 2లో

# ఢిల్లీ ఏపీ భవన్ లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీ

**-బియ్యం నాణ్యతను పరిశీలించిన మంత్రి నాదెండ్ల**
**-బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై ఆగ్రహం**
**-ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న దుకాణం సీజ్**
**-ఇకపై ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణం నడుస్తుందని ప్రకటన**




న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఏపీ భవన్ లో ఉన్న పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉంచిన బియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ పేరుతో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న ఆ దుకాణాన్ని సీజ్ చేశారు.

ఏపీ భవన్ లో నెల రోజుల్లో ప్రభుత్వ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి అక్కడికక్కడే ప్రకటించారు. ఇకపై ఏపీ భవన్ లోని దుకాణం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మంత్రి నాదెండ్లతో పాటు పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందాలి




- ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి
- డివిజన్ స్థాయి సమావేశాలు క్రమంతప్పకుండా జరగాలి
- డీవీఎంసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు



# వాడమ్మాడు... వీడు కొన్నాడు...

**-వీడు అమ్మాడు...నేను కొంటున్నాను..**
**-నేనమ్ముతున్నాను... వేరేవాడు కొంటున్నాడు ..**
**-పది రూపాయలకు అమ్మి అరవై రూపాయలవి తింటున్నాడు..**
**-అమ్మే వాడిని బలవంతం చేయలేదు..**
**-ఈ బియ్యం తినలేక ..ఉచితం కాబట్టి అమ్ముకుంటున్నాడు..**
**-అధికారుల తనిఖీలు మాములే..**
**-ఇవన్నీ ప్రభుత్వాలకి తెలియకుండానే జరుగుతాయా...?**
**-అంతా చేతులు మారడమే...**
**-ఏ చేయి తడపాలో తడిపితే అంతా అయిపోతుంది...**
**-ఇది రేషన్ మాఫీయా వారి మాటలు...**
**-మరి ఈ అధికార వ్యవస్థలెందుకు...**
**-ఇంటిటింటికీ వెళ్లి బియ్యం ఇవ్వడమెందుకు...**
**-ప్రజల సొమ్మే ప్రజలకు ఇచ్చి ఈ మాయలేమిటి ..**
**-పేదవాడు తినలేని బియ్యం పరాయి దేశాలు తింటున్నాయే..**
**-ఈ బియ్యం అక్కడ వారికి రుచిస్తున్నాయా...**
**-తినలేనప్పుడు ఇన్ని తిప్పలెందుకు...**
**-ఇన్ని తెల్ల రెషన్ కార్డులెందుకు..**
**-ఇంత మంది అధికారుల పర్యవేక్షనెందుకు...**
**-ఇక ప్రభుత్వమే ఉండేదేందుకు...?**
**-ఏది నీతి?**

**ఒకడికి నీతి అయినది ఇంకొకడికి అవినీతి కావచ్చు.. ఒకడి సుఖం ఇంకొకడి కష్టం కావచ్చు. Everything is relative. ఏది నీతి.. ఏది పరబ్రహ్మను అర్థం చేసుకున్న బ్రహ్మజ్ఞానం? అంతా శూన్యం అంతా మిధ్య. అందులోనుండి పుట్టి గిట్టేదే జగమంత కల్పన. పూర్వమేప్పుడో మహనీయులు ఇలాంటి గొప్ప విషయాలు చెప్పడానికి ఉన్న పరమార్థం ఇప్పుడిప్పుడే అవగతం చేసుకోవాలి.ఎందుకంటే వర్థమాన పరిస్థితుల్లో ప్రజాస్వామ్య యుతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పుకుని వారిని చూసి నీతి న్యాయం ధర్మం అన్నది ఆలోచన చేయాలి.**

పూర్తి వివరాలు రేపటి సంచికలో...

# రాష్ట్ర హోంమంత్రిగా అనిత విఫలం



- పోలీస్ అధికారులపైనే కూటమి కక్షసాధింపులు
- ప్రతిపక్షంపై వేధింపులకు పావుగా పనిచేస్తున్న కొందరు పోలీసులు
- మొత్తం పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారు: ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

- రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు
- రాజకీయ విమర్శలకే పరిమితమైన హోంమంత్రి
- పోలీస్ వ్యవస్థను రాజకీయ సంస్థగా దిగజార్చారు
- కూటమి పాలనలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:
రాష్ట్ర హోంశాఖా మంత్రిగా అనిత విఫలమయ్యారని ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నంలోని వైయస్ఆర్‌సీపీ నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలపై అఘాయిత్యాలు, ప్రతీకార హత్యలు, దాడులతో అట్టుడుకుతుంటే హోంమంత్రి మాత్రం రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం: ఎంపీ పురందేశ్వరి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అన్నారు. డీపీఆర్ సకాలంలో రాకపోయినా ఈ అంశానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.గతంలో కేంద్ర ప్రభుత్వం 2500 కోట్ల రూపాయలు అమరావతి పరిసర ప్రాంతాల అభివృద్ధికి, అవుటర్ రింగ్ రోడ్డుకు 20 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ హామీ ఇచ్చిన ప్రకారం వరల్డ్ బ్యాంక్ ద్వారా 15 వేల కోట్లు, హడ్కో ద్వారా 11 వేల కోట్ల రూపాయలు అందించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేయాలని దగ్గుబాటి పురందేశ్వరి ఆకాంక్షించారు.

## అంతా జగన్నాటకమే..

మొదటిపేజీ తరువాయి

మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు.పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.. అక్కడికి వెళ్తామన్నా కూడా.. తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలిపారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత గుర్తు చేశారు.

## రాష్ట్ర సొంత ఆదాయ వనరులు పెరిగితేనే అసలైన వృద్ధి

మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి : 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్ :కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది.

పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.

## రాష్ట్ర హోంమంత్రిగా అనిత విఫలం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, తెలుగుదేశం పార్టీ రాజకీయ సంస్థగా దిగజార్చారని ధ్వజమెత్తారు."రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న హోంమంత్రి అనిత తన బాధ్యతలను పక్కనపెట్టి ఎంతసేపటికీ పదవిని ఎంజాయ్ చేయడానికి, మాజీ సీఎం వైయస్ జగన్‌ని విమర్శించడానికే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజుకి 72 మంది మహిళల మీద అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే అరికట్టలేకపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను విమర్శించడానికి మాత్రం ఎప్పుడూ ముందుంటారు. వైయస్ జగన్ కేవలం పులివెందుల ఎమ్మెల్యే అంటూ కించపరిచేలా అనిత మాట్లాడుతున్నారని, ఆయన ఒక మాజీ ముఖ్యమంత్రిగా, జనంలో అత్యంత ఆదరణ కలిగిన నాయకుడుగా కొనసాగుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక మండలస్థాయి సబ్ ఇన్స్‌పెక్టర్ మాజీ ముఖ్యమంత్రి గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందంటే, ఏ రకంగా పోలీస్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా మార్చారో అర్థం చేసుకోవాలి. - వైయస్ జగన్ పర్యటనలో భద్రత వైఫల్యంవైయస్సార్సీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నాయకులు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కి పటిష్టమైన భద్రత కల్పించడం జరిగింది. కాబట్టే ఆనాడు వారి భద్రతపై ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో వైయస్ జగన్ పర్యటనల్లో అడుగడుగునా భద్రతా వైఫల్యం కనిపిస్తోంది. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తోంది. వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లె పర్యటనకు వెళితే 1100 మందితో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశామని, 200 మందిని హెలిప్యాడ్ దగ్గర మోహరించామని ప్రభుత్వం చెబుతోంది. నిన్నటి పర్యటనలో ఎక్కడా ఆయనకు పోలీస్ రక్షణ కనిపించలేదు. జగన్ ని కలవడానికి వచ్చే కార్యకర్తలను, అభిమానులను ఆపడానికి పోలీసులను మోహరించారే కానీ, ఆయనకు రక్షణ కల్పించడానికి మాత్రం పోలీసులను ఏర్పాటు చేయలేదు. హెలికాప్టర్ విండ్ షీల్డ్ పాడైపోయిన విషయం తెలిసీ ఆ హెలిక్యాప్టర్‌లో జగన్ వెళ్లకపోవడాన్ని హోంమంత్రి ప్రశ్నించడం చూస్తుంటే కనీస సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ఏరకంగా ఉంటాయో కూడా తెలియదా అనే అనుమానం కలుగుతోంది. - టీడీపీ తొత్తులుగా మారిన పోలీసులకే హెచ్చరికరాష్ట్రంలో చట్టానికి బదులుగా టీడీపీకి తొత్తులుగా మారి, చంద్రబాబుకి వాచ్‌మెన్‌లుగా వ్యవహరిస్తున్న పోలీసులను ఉద్దేశించి వైయస్ జగన్ హెచ్చరికగా మాట్లాడారు. వారిని న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి వారు తొడుక్కున్న యూనిఫారంను తీయించేస్తామని చెబితే దానిని వక్రీకరిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ గౌరవంను కాపాడేలా ఆనాడు సీఎంగా వైయస్ జగన్ పనిచేశారు. నేడు కూటమి ప్రభుత్వం మొత్తం పోలీస్ వ్యవస్థనే నీరుగార్చేలా చేస్తోంది. ఇటీవల కాలంలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల సందర్భంగా పోలీసులు అధికార పార్టీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారు. రామగిరిలో కూడా స్థానిక ఎస్ఐ కూడా ఇదే తరహాలో ప్రవర్తించారు. చివరికి వైయస్ఆర్‌సీపీ బీసీ నాయకుడు దారుణ హత్యకు గురవ్వడానికి పోలీసుల ఉదాసీనతే కారణం. ఇటువంటి వారు పోలీస్ యూనిఫారంకే కళంకం. వారు ఎప్పటికైనా చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిందే. - శాంతిభద్రతలను సమీక్షించే సమయం హోంమంత్రికి లేదువిశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లీకూతుళ్లు తీవ్రంగా గాయపడిన ఘటనలో తల్లి మరణించింది. యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే పరామర్శించే తీరిక హోంమంత్రికి లేకపోయింది. కంచరపాలెంలో మానసిక వికలాంగురాలిపైనా అత్యాచారం జరిగినప్పుడు కూడా హోంమంత్రి పరామర్శించలేదు. రాజమండ్రిలో దీపక్ అనే టీడీపీ కార్యకర్త వేధింపులతో నాగ అంజలి అనే ఫార్మాసిస్ట్ ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఘటన రాష్ట్రమంతా సంచలనం సృష్టించింది. 13 రోజులపాటు చావుబతుకుల మధ్య అంజలి పోరాడి చనిపోయింది. ఆ 13 రోజుల్లో ఏనాడూ అక్కడికొచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలబడి ధైర్యం చెప్పాలని ఈ మహిళా హోంమంత్రికి అనిపించలేదు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. హోంమంత్రి అనిత సొంత నియోజకవర్గం పాయకరావుపేట మీదుగానే విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్నా ఆమె పట్టించుకోదు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం వేధింపులను ఒక మహిళ సెల్ఫీ వీడియో ద్వారా ఏకరువు పెట్టింది. రాష్ట్రంలో తనకు న్యాయం జరగదని భావించి కర్నాటకలో ప్రెస్‌మీట్ పెట్టింది. కానీ ఆ ఎమ్మెల్యే మీద కనీసం కేసు కూడా పెట్టలేదు. జనసేన నేత కిరణ్ రాయల్ వేధింపుల గురించి లక్ష్మి అనే మహిళ వరుసగా ప్రెస్‌మీట్లు పెట్టి ఆడియో వీడియోలతో సహా ఆధారాలు చూపించినా చర్యలు తీసుకోలేదు. మా హయాంలో జగనన్న ఇచ్చిన ఇళ్ల పట్టా తీసుకున్న ఆనందాన్ని మీడియాతో పంచుకున్నందుకు ఒక మహిళలను దారుణంగా ట్రోల్ చేసి ఆత్మహత్య చేసుకునేలా టీడీపీ సోషల్ మీడియా ప్రేరేపించింది. తన బిడ్డలను తల్లి లేని అనాథలను చేసింది. గుంటూరు వెళ్లినప్పుడు మా నాయకులు వైయస్ జగన్‌ను చిన్న పాప కలిస్తే, ఆ వీడియోలను కూడా టీడీపీ సోషల్ మీడియా ట్రోల్ చేసింది. చిన్న పాప అని కనీసం విచక్షణ పాటించలేదు. - టీడీపీదే క్రిమినల్ చరిత్ర కూటమి అధికారంలోకి వచ్చింది మొదలు ఎక్కడా శాంతిభద్రతల పరిరక్షణ జరగడం లేదు. పోలీస్ వ్యవస్థను కక్షపూరిత రాజకీయాలకు మాత్రమే వాడుతున్నారు. వైయస్సార్సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేధించడానికి పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్నారు. చంద్రబాబుని ఉద్దేశించి దివంగత ఎన్టీఆర్ క్రిమినల్ అన్నారు. వెన్నుపోటు పొడిచి పార్టీ లాక్కున్నాడని స్వయంగా చెప్పారు. 85 శాతం మంది టీడీపీ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయని ఏడీఆర్ సర్వే చెప్పింది. అలాంటి పార్టీలో ఉండి వైయస్సార్సీపీ క్రిమినల్ పార్టీ అని హోంమంత్రి చెప్పడం విడ్డూరం. ఐపీఎస్ అధికారులను పేర్లు పెట్టి తిట్టిన చరిత్ర టీడీపీ నాయకులది. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంఘ విద్రోహ శక్తులని ప్రచారం చేశారు. పోలీసుల మీద దాడులు చేసి వారికి చూపు కోల్పోయేలా చేశారు. వాటికి సంబంధించి చంద్రబాబు, లోకేష్‌ల తీరును చూపే వీడియోలను కూడా మీడియా సమావేశం ద్వారా ప్రజలకు చూపిస్తున్నాం. కులం పేరుతో, మతం పేరుతో, పార్టీల ముద్ర వేసి ఐపీఎస్ అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు పోస్టింగులు ఇవ్వకుండా పది నెలల తర్వాత కూడా ఇప్పటికీ కక్షసాధిస్తున్నారని"వరుదు కల్యాణి అన్నారు

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందాలి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం-జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు కూడా క్రమంతప్పకుండా జరిగేలా ఆర్డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు వివరించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




## జిల్లా వాసుల తలపై గుదిబండ గ్యాస్ ధరలు తగ్గించాలంటూ నిరసన

ప్రజా భూమి పలాస:

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలంటూ కాశిబుగ్గ గాంధీ విగ్రహం వద్ద బుధవారం సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు గ్యాస్ ధరల పెంపు సామాన్యుడు తలపై గుది బండలా మారింది గృహ అవసరాలకు వాడే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ఏకంగా రూ. 50 రూపాయలు పెరగడంతో రూ. 878. 50 కి చేరింది మన శ్రీకాకుళం జిల్లాలో 6.92 లక్షలకు పైగా గ్యాస్ కలెక్షన్ లో ఉన్నాయి.

పెంచిన ధరతో నెలకు రూ.3.42 కోట్లకు పైగా ప్రజలపై భారం పడనుంది వాణిజ్య పనులకు ఉపయోగించి గ్యాస్ సిలిండర్ల పై 40 పెరిగింది సిఐటియు జిల్లా కార్యదర్శి గణపతి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు



## ఈమని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువత జిల్లా అధ్యక్షులు ఈమని మురళీకృష్ణ ఆధ్వర్యంలో....బుధవారం మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగానే "తగ్గం ఫౌండేషన్ "ఆధ్వర్యంలో సుమారు రెండు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పిల్లలు-పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ భారీ కేక్ ని కట్ చేశారు.ఈ సందర్భంగానే తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఈమని మురళీకృష్ణ మాట్లాడుతూ...మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నీతికి-నిజాయితీకి మారుపేరు గల నాయకుడని, నిత్యం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ...పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ నియోజవర్గ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పించిన నాయకులు వసంత కష్టప్రసాద్ గా



చెప్పుకోవచ్చు.వసంత పాలన మైలవరం నియోజవర్గాన్ని అభివృద్ధి పరచడంలోనూ... సంక్షేమాన్ని అందించే విధానంలో కూడా వసంతక సాటి ఎవరు లేరని చెప్పవచ్చు. చిన్న-పెద్ద, కుల-మత బేధాలు లేకుండా అలాగే కార్యకర్తలను చిన్న చూపు చూడకుండా అందర్నీ కలుపుకొని పోతూ నియోజవర్గంలో అందరి వాడిలా పేరు గడించిన నాయకుడిగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అని ఈమని మురళీకృష్ణ తెలిపారు. మాటిచ్చాడంటే...మాటకు కట్టుబడే నాయకుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అని ఈమని తెలిపారు.ఈ సందర్భంగానే ఈమని మురళీకృష్ణ నెలకొల్పిన ఆత్కూరు గ్రామంలో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకల భారీ ఫేక్సీ లు చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నే మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,మరెన్నో కాలాలు వసంత పాలన మైలవరం నియోజకవర్గ ప్రజలకు అందించాలని,ఈ సందర్భంగా నే ఈమని మురళీకృష్ణ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖకు ఆదేశాలిచ్చింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కార్ల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ భేటీకి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావే శంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖకు హోంశాఖ ఆదేశాలిచ్చింది.అదేవిధంగా తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగా నికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో మరో రిఫైనరీ ఏర్పా టుకు గల అవకాశాలను పరిశీలించాలని ఏపీ సర్కార్ కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని రెండు సంవత్సరాల్లో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖకు ఆదేశాలు జారీ చేసింది.విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ సూచించింది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచనలు చేసింది.

అక్టోబర్,



ప్రజాభూమి



# కుశలవ రైతు భూబాధితులకు న్యాయం చేయాలి

## -బాధితులపై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తే సహించేది లేదు

## -సంఘీభావ సమావేశంలో వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అధికారులు, పాలకులు కలిసి చదువురాని దళిత రైతుల భూములను చట్ట వ్యతిరేకంగా కుశలవ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సంస్థ కు కట్టబెట్టడం జరిగిందని, ప్రభుత్వం వెంటనే ఎవరి భూములు వారికి ఇచ్చి న్యాయం చేయాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్ లో ఉన్న కనకదాసు కళ్యాణమండపంలో బాధిత రైతుల సదస్సు జరిగింది. బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సాకే హరి, బహుజన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివ రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, లైఫ్ వరల్డ్ కన్వీనర్ ఉదయ్ కుమార్, ముస్లిం నగారా ఉమర్ ఫరూక్, సిపిఐ వినోద్ కుమార్, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, చైతన్య గంగిరెడ్డి, పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, కెవిపిఎన్ జిల్లా కార్యద ర్శి రమణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధిత దళిత రైతులకు అధికారులు న్యాయం చేయక పోవడంతో న్యాయ స్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అవినీతి అధికారులు కలిసి బాధిత రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో దళిత రైతులు ప్రజా సంఘాలు, వామపక్ష నాయకులను కలిసి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. లేపాక్షి మండలం కొండూరు, కొర్లకుంట పరిసర ప్రాంతంలో ప్రభు త్వం దళితుల అభివృద్ధి కోసం అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో 150 మంది రైతులకు సంబంధించిన 250 ఎకరాల భూమిపై పెత్తందారుల కన్ను పడిందని, 2015 నుండి 2019 మధ్యకాలంలో ప్రజా ప్రతినిధులు, అవినీతి రెవెన్యూ అధికారులు కలిసి నిరక్షరాస్యులైన దళితుల భూములను అడ్డదారిలో వివిధ రూపాల్లో దురాక్రమణ చేశారని ఆరోపించారు. భూ బాధిత దళితులు గత నాలుగు సంవత్సరాల నుంచి తమ భూములు తమకు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో కనీస చలనం సైతం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధిత దళిత రైతుల భూములను వారికి ఇవ్వాలని లేని పక్షంలో వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు రామాంజనేయులు, సిపిఎం బాబావలి, ఏఐటియుసి మారుతి రెడ్డి తూమ కుంట కార్మిక నాయకులు రవికుమార్, రైతు సంఘం నాయకులు చలపతి పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## -సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సిపిఎం నాయకులు పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి డిమాండ్ చేస్తూ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ లో నిరసన తెలుపుతూ కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెడ్ పి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరిలు మాట్లాడుతూ, శ్రీరాముడి పేరుతో ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంచుతూ శ్రీరామ నవమి కానుకగా ప్రజలకు అందజేసిందని ఎద్దేవా చేశారు. పథకాలు పెట్టి మహిళలను అన్ని విధాలా ఆదుకుంటున్నామని ప్రకటిస్తూ, మరో వైపు ఇలా నిత్యావసరాల ధరలు, గ్యాస్ ధరలు పెంచడం దారుణమన్నారు. తక్షణమే పెంచి గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒక పక్క పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపున గుదిబండలాగా గ్యాస్ ధర పెంపు దారుణమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్, డిజిల్ ధరలు మాత్రం తగ్గించడం లేదన్నారు. మరో పక్క అదానీ, అంబానీ ఆస్తులు పెద్ద ఎత్తున పెరగడానికి సహకరిస్తూ, వారి తీసుకున్న బ్యాంకు అప్పులు మాఫీ చేస్తూ . సామాన్యులకు వ్యతిరేకంగా బడా బాబులకు అనుకూలంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎవరూ నోరు మెదపకుండా మతం పేరుతో, కులం పేరుతో సున్నితమైన విషయాలలో కలుగజేసుకుని మనుషుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి ఎవరు కూడా నోరు మెదపక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్రం చేస్తున్న అన్యాయంపై అందరూ ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాము, రామకృష్ణ, రాజప్ప, బాబావాలి, నందీశ్వర, రామాంజనప్ప, రమణ, జ్యోతమ్మ, మూర్తి, జయ రాములు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

## -బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకుందామని ఆ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కంచి కామాక్షి కళ్యాణమండపంలో బిజెపి హిందూపురం అసెంబ్లీ స్థాయి క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో జిఎం శేఖర్ మార్గదర్శనం చేశారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 22వ తేదీ వరకు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలో కూడా ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తేదీ గ్రామాల్లో నాయకులు పర్యటించాలని, 11వ తేదీ మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినం ఘనంగా నిర్వహించాలని, 14వ తేదీ అంబేద్కర్ జయంతి రాజ్యాంగ దినోత్సవం గా ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వారం రోజుల పాటు అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన రాసిన రాజ్యాంగ పీఠికను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శేఖర్ కోరారు. అదే విధంగా 11 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సాధించిన అభివృద్ధిని కూడా ప్రజలకు తెలియ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ పిడి పార్థసారథి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, హిందూపురం పట్టణ అధ్యక్షురాలు అంజలి, రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహామూర్తి, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ వెంకట శివప్ప, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, బిజెపి నాయకులు ఆది మూర్తి, నాయకులు నాగేష్, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకంఠపురం ఉదయ్ కుమార్, సోషల్ మీడియా నాయకులు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సగటు వేతనం రూ. 307 వచ్చేలా చూడాలి- 2025-26లో 80 లక్షల ఉపాధి హామీ పనిదినాలు లక్ష్యం

- మండలాల వారీగా లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలి
- పథకం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేలా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, సగటు దినసరి వేతనం రూ. 307 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డ్వామా అధికారులతో కలిసి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్గా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. 2025-26కు గాను జిల్లాలో 80 లక్షల పనిదినాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతేడాది గణాంకాల ఆధారంగా ఈ ఏడాది మండలాలు, రోజుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు 2,737 పంట కుంటల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా, 69 కుంటల నిర్మాణం 100 శాతం పూర్తయిందని, మరో 1,029 పంట కుంటలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పంట కుంటలపై సచివాలయం స్థాయిలోని వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వేసవిలో పశువులతో పాటు గొర్రెలు, మేకలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. పశు సంవర్థక శాఖ 277 తొట్టెల పనులను గుర్తించి, పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన వాటికి సంబంధించిన పరిపాలనా అనుమతుల ప్రక్రియ ఈ నెల 12 నాటికి పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగుకు 2025-26లో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 20 ఎకరాలను గుర్తించాలని, జిల్లా లక్ష్యం 4,000 ఎకరాలుగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం..

## ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం..

## జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి ప్రభుత్వ లక్ష్యాలు నేరవేర్చాడంలో భాగస్వామ్యులము అవుదామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు.

ఏపిఎన్జివో అసోసియేషన్ ఎన్టిఆర్ జిల్లా విజయవాడ నగర కార్యవర్గ సభ్యులు బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. సత్యానారాయణరెడ్డి, సహ అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్లకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైనదన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ఉద్యోగులు పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. అనంతరం నూతర కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సత్కరించి అభినందనలు తెలిపారు. ఏపిఎన్జివో ఎన్టిఆర్ జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడంలో వినూత్నశైలిని అవలంభిస్తూ రాష్ట్రంలోనే ఎన్టిఆర్ జిల్లాను మార్గదర్శకంగా నిలిపేందుకు కృషి చేస్తున్న జిల్లా యాంత్రాంగానికి అన్ని విధాలుగా సహకరించేందుకు ఉద్యోగులు సిద్దంగా ఉంటారన్నారు. ప్రజా కలెక్టర్గా సామాన్య ప్రజల సమస్యలను ఓర్పుగా విని, స్వయంగా పరిష్కార మార్గాన్ని చూపుతూ కింది స్థాయి అధికారులకు సూచించి పరిష్కరిస్తున్న తీరు ఆయా వర్గాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఉద్యోగులను వెన్ను తట్టి ప్రోత్సహించడం ఉద్యోగులు మరింత ఉత్సహాంగా పనిచేయుటకు దోహదపడుతుందన్నారు. ప్రజలకు సేవలందించడంలో జిల్లాకు చెందిన ఉద్యోగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. దైనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకిత భావంతో సేవలు అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ని మార్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారాయణరెడ్డి, సహ అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, జల్లా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, జి.రామకృష్ణ, బివి రమణ, వి. నాగార్జున నగర కార్యవర్గ సభ్యులు కె. శివలీల, సివిఆర్ ప్రసాద్, ఎస్కె నజీర్ ఉద్దీన్, యం. శ్రీనివాసరావు, కాశీమ్ సాహేబ్, రాంబాబు, విజయశ్రీ, జి. వరప్రసాద్,టి.విద్యాసాగర్, కేశర గణేష్, పాల్గొన్నారు

# గ్యాస్ , పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి.సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కమిటీ డిమాండ్

## జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ఆగ్రహజ్వాలలు రాజుకున్నాయి. రాజమహేంద్రవరంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల గ్యాస్ బండతో నిరసనలు తెలిపారని సిపిఎం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టీ అరుణ్ మాట్లాడారు. పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అరుణ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ తోపాటు ఇతర అన్ని రకాల ధరలు పెంచి ప్రజల నెత్తిన భారాలు మోపడమే సిఎం చంద్రబాబు చెపుతున్న పి-4 ఉద్దేశమని, ఇటువంటి భారాలకు వ్యతిరేకంగా సిపిఎం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ పోరాటాల్లో ప్రజలు కలిసి రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన గ్యాస్, ఇతర భారాలకు సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పూర్తి భాధ్యత వహించి ధరలు తగ్గించే దిశగా కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినా భారత దేశంలో చమురు ధరలు తగ్గకుండా పెంచడం దారుణమని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రాంపు సుంకంవిధానాల వలన ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధాన పరిశ్రమలు రొయ్యల పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని దీనివలన అనేక మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు.కేంద్రం పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.సుబ్రహ్మణ్యం, బి.పూర్ణిమ రాజు, సిపిఎం నగర కమిటీ నాయకులు వి.రాంబాబు, భాస్కర్, అశోక్, రాజేష్, జ్యోతి, తాతారావు, పేరయ్య లింగం, ఆర్.రామ కృష్ణ, అప్పల నరసయ్య,లవ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాంగోపాల్ వర్మ పై రాజమండ్రి లో పిర్యాదు ..మత ఉగ్రవాద చర్యలను ప్రేరేపిస్తున్న రాంగోపాల్ వర్మ..

## రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం.






రోజు రోజు కు రాంగోపాల్ వర్మ (అర్జివి) చేష్టలు శృతిమించి పోతున్నాయి . సామాజిక ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న అర్జివి పై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సారథ్యంలో ఈ రోజు రాజమండ్రి లోగల 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు .ఆర్యాపురం లోగల రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం నుండి పార్టి సెక్యూలర్స్ , శ్రేయోభిలాషులు బారిగా కదలి వెళ్లి రాజమండ్రి 3 వ పట్టణ ఎస్ హెచ్ ఓ వారికి పిర్యాదును అందచేసారు .రాంగోపాల్ వర్మ కొన్ని మీడియా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా అఖండ భారతీయులు అమితంగా విశ్వాసించే రామాయణ , మహాభారతాల కోసం వ్యంగ్యంగా మాట్లాడుతూ భారతీయుల మనోభావాలను గాయపరుస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా ప్రాంతాల మధ్య కుట్ర పూరితంగా సొంత లాభాపేక్షకై ప్రాంతీయ విభేదాలను కొత్తగా రెచ్చగొడుతున్నారు . మరింత పైసాచికత్వం తో భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగాను , సైనికుల మనోభావాలను బాధించే విధంగాను శృతిమించిన ప్రేలాపనలు చేస్తున్నారు . అఖండ భారతీయులు ఆరాధ్య దైవంగా కొలిచే పరమ శివుని కోసం వ్యంగ్యంగా మాట్లాడుచున్నారు . సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కోసం, సరస్వతి మాత కోసం, మానవ సంబంధాల కోసం తప్పుడుగా మాట్లాడు చున్నారు . యాంకర్ స్వప్న తో కలిసి ఉద్దేశ్య పూర్వకంగానే ముందుగా కుట్ర పూరితంగా సిద్ధం చేసుకున్న ప్రశ్నలతో సామాజిక ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్నారు . అర్జివి మాటలు , చేష్టలు కారణంగా సామాజిక భద్రత కోల్పోతుంది . మత ఘర్షనలకు తావునిస్తుంది . కొన్ని ఉగ్రవాద సంస్థలతో పోల్చుతు హిందూ ధర్మ దైవాలను వక్రీకరిస్తు తప్పుగా మాట్లాడుతూ యువతకు తప్పుడు సాంకేతాలను ఇస్తున్నారు . అర్జివి అప్ లోడ్ చేస్తున్న సంఘ విద్రోహ వీడియోలను కొన్ని ఉగ్రవాద సంస్తలు ఉగ్రవాద కార్యకలాపాలకు ముడి సరుకుగా మార్చుకునే ప్రమాదం వుంది . ఈ మధ్య కాలంలో ఎక్కడ బడితే అక్కడ మత ఘర్షణలు ఎక్కువై పోతున్నాయి . అందుకు అర్జివి వంటి వారి చేష్టలే ప్రధాన కారణంగా బావించాలి . అర్జివి వంటి వారి చేష్టలకు ఆకర్షితు లవుతున్న కొంతమంది కారణంగా యుక్త వయస్సు వారు మత్తు ప్రధార్ధాలకు బానిసలుగా మారి మత ఘర్షణలకు కారకులవుతున్నారు . అర్జివి ఇప్పటికే లెక్క కట్టలేని వీడియోలు అనేక యూ ట్యూబ్ వేదికల్లో అప్ లోడ్ చేసారు . అర్జివి సంఘ విద్రోహ చర్యలకు ఎక్కువ శాతం యాంకర్ స్వప్న ప్రోత్సాహం ఉంటుంది .

తక్షణమే ప్రభుత్వం సామాజిక భద్రతను గుర్తించి , శాంతి భద్రతలను కాపాడే దిశగా మా పిర్యాదుపై 153- %ా, 153- దీ , 504, 506, 150-దీ% ఐ పి సి , 67 ఐ టి యాక్ట్ - 2000 చట్టాల ప్రకారం చర్యలు చేపట్టి శాంతి భద్రతలను కాపాడాలని , రామాయణ , మహాభారతాల పవిత్రతను రక్షించాలని , సామాజిక భద్రతను , పౌరుల స్వేచ్ఛ ను కాపాడాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , పెద్యాల కామరాజు, కాసా రాజు , సిమ్మా దుర్గారావు , దోషి నిషాంత్ , ఎమ్ డి హుస్సేన్ , ఆర్ కే చెట్టి , దుద్దే త్రినాద్ , లంక దుర్గాప్రసాద్ , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , బర్ల ప్రసాద్ , ద్వాదశి శ్రీను , బర్ల సతీష్ , కంతి పండు, అడపా దేవుడు , కొల్లి సిమ్మన్న , బత్తుల మధుబాబు, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , వాడపల్లి జ్యోతిష్ , మాసా అప్పాయమ్మ , మాసా సుభద్ర , వల్లి వెంకటేష్, మోర్త ప్రభాకర్ , చల్లా సాంబశివరావు, మొగలి రాజేష్ , అల్లాడ రమేష్ , నాగురు అన్నపూర్ణ , మాసా దుర్గ , ఖండవల్లి శ్రీను , దొంగ బాలాజీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి.

### ఐటిడిఎ పి ఓ కె.రాములు నాయక్.



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

కుటీర పరిశ్రమలతో మహిళలు ఆర్థిక సాధించాలని కోట రామచంద్రపురం ఐటిడిఎ పిఓ కె.రాములు నాయక్ అన్నారు. మండలంలోని మంగయ్య పాలెంలో మహిళలచే నిర్వహింప బడుతున్న విస్తరాకుల పరిశ్రమను బుధవారం ఐటీడీఏ పీవో రాముల నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళల స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని అన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం వివిధ రంగాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఐటిడిఏ తో సహా పలు సంస్థలు సహకరిస్తాయని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు పొందాలని సూచించారు.

## పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు.





ప్రజాభూమి,వి.ఆర్.పురం.

వడ్డీగూడెం పంచాయితీ పరిధిలోని బి సి కాలనిలో ఉన్న ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి వ్యవస్థాపకులు అయిన పాస్టర్ కె కృపారావు ఆధ్వర్యంలో, కింగ్ డామ్ ఆఫ్ హెూలీ గాడ్ మినిస్ట్రీస్ సహకారం తో పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ ట్యూషన్ సెంటర్ లో 15 మంది విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తో పాటు ప్రతి రోజు ఉచితంగా భోజనాలు కూడా ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ కృపారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు ప్రస్తుత కాలంలో విద్యా విధానాల్లో వెనుకబడిన వారు లేకపోలేదు. అలాంటి వారికి మానవత దృక్పథంతో మనకు తోచిన విధముగా సహాయం చేయుట మంచిదని మానవ సేవే మాధవ సేవ అంటూ ట్యూషన్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పండగ సమయాల్లో వస్త్రాలు కుడా సహాయం చేస్తాము అని అన్నారు.

## పిల్లలను బడికి పంపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

### తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ.

ప్రజాభూమి అమలాపురం



తల్లిదండ్రులు వారి పిల్లల్ని బడికి పంపి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. గోపాలపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ నందు గ్రామస్తులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించిన మన బడికి పోదాం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ గ్రామాలల్లో బడి ఈడు పిల్లలను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది బాటలు వేయాలని ఆయన కోరారు గురువు లైనటువంటి ఉపాధ్యాయలు అందిస్తున్న విద్యాబోధన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాలతో ఏవిధమైన ఫీజులు లేని మన బడికి పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్కూల్లో విద్యార్థులకు పరిశుభ్రతమైన త్రాగునీరు రోజు ఆటల సాంస్కృతిక కార్యక్రమాల ప్రభుత్వబడి కన్నతల్లిఒడి నిర్వహణతో ప్రతీ విద్యార్థికి తల్లీకి వందనంతో మూడు జతల యూనిఫామ్ ప్రభుత్వాలు చేయూత నిస్తున్నాయని రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపు నిర్వహాకుల అరెస్టు

ప్రజాభూమి అమలాపురం

అమలాపురం మండల పరిధిలో బెల్టుషాపులునిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి బైండొవర్ కేసులు పెట్టారు. దేగల సత్యనారాయణ గుత్తుల పుల్లపురాజు తొంట సుబ్రహ్మణ్యం లను అదుపులోకి తీసుకుని తహాశీల్దార్ ఎదుట హాజరు పరిచినట్టు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వివివి సత్యనారాయణ తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్ రమణ పై వేసిన సస్పెండ్ వేటు ని తొలగించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### ఏలేశ్వరం లో కొనసాగుతున్న ఆర్టీసీ జేఏసీ కార్మికుల నిరసన దీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



డ్రైవర్ రమణ సస్పెండ్ పై 38 రోజులుగా కొనసాగుతున్న ఆర్టీసీ ఏలేశ్వరం డిపో కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎస్ వి రమణ పై విధించిన అక్రమ సస్పెన్షన్ కు నిరసనగా ఆర్టీసీ డిపో లోని కార్మిక సంఘాలన్నీ కలిసి చేస్తున్న రిలే నిరాహార దీక్ష 38 వ రోజుకి బుధవారానికి చేరుకుంది ఈ నిరసన నిరసన దీక్ష ఈరోజు 48 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గేట్ మీటింగ్లో ఆర్టీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ,

అక్రమ సస్పెండ్ కి గురైన ,ఏలేశ్వరం డిపో కి సంబంధించిన డ్రైవర్ ఎస్ వి రమణ ను, ఏలేశ్వరం డిపో లోనే విధుల్లోకి తీసుకోవాలని, గ్యారేజీ కార్మికుల సమస్యలను, మరియు మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, నారమ్స్ ప్రకారం లీవులు ఇవ్వాలి అని, ఈ డిమాండ్ లు న్యాయ బద్దంగా తమకు దక్కాల్సినివని, ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో,గత 47 రోజులుగా కార్మికులంతా ఎర్ర బ్లాడ్జిలు తగిలించుకొని, విధులకు హాజరవుతూ, ఆర్టీసిలోని అన్ని ఉద్యోగ సంఘాలలోని కార్మికులంతా కలిసి, నిరసన మరియు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారనీ.ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా 38 రోజులుగా కొనసాగుతున్నాయని,1/2019 సర్కులర్ కచ్చితంగా అమలు చేసే వరకు ఉద్యమం ఆగదని, డ్రైవర్ ఎస్ వి రమణను సస్పెండ్ చేయడం సర్కులర్ కి విరుద్ధమని, రమణను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో సమస్య మరింత ఉదృతం అవుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఆర్టీసీ లోని అన్ని సంఘాల కార్మికులంతా ఏకమై ఎర్ర బ్లాడ్జీలతో నిరసన తెలుపుతూ, విధులకు హాజరై ఆందోళన చేస్తున్నామని, ఆర్టీసీ యాజమాన్యం లో స్పందన లేకపోవడం తో, జోన్ లోనీ అన్ని డిపోలలోని, అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి, నిరసనలు తెలియజేస్తున్నారు అని అన్నారు. బి వి వి డి ప్రసాద్ మరియు బి రామలింగేశ్వరరావు అనే డ్రైవర్ లు 38 వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎం యు ఏ కార్యదర్శి కే త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి ఎం కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ పి రావు మరియు అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## 14న మూడవ డివిజన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు....

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఈనెల 14న స్థానిక మూడవ డివిజన్ నవాబుపేట కెనాల్ రోడ్డు లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు బడేటి చంటి క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన కర పత్రాలు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లా డుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలిం చేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేని దన్నారు.ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియా డారు.టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ మాట్లాడుతూ స్థానిక మూడో డివిజన్ నవాబ్ పేట కెనాల్ రోడ్డు గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈనెల 14వ తేదీన నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు,ఉద్యోగులు, ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ చనపతి వెంకటరమణ, యు.రూపేష్, జాలా శివశంకర్, వీరబత్తిన రత్తయ్య,నక్క సురేష్,పుల్లా ప్రసాద్,తూమాటి విక్రం,పి. పండు, తదితరులు పాల్గొన్నారు.

## కొణిదల మార్క్ శంకర్ బాబు త్వరగా కోలుకోవాలి..

### స్వయంభూ: మార్కండేయ స్వామి వారి ఆలయం లో రెడ్డి అప్పల నాయుడు ప్రత్యేక పూజలు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



సింగపూర్ టొమాటోస్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదల మార్క్ శంకర్ బాబు వారితో పాటు మిగిలిన 18 మంది చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ పూజారి మార్క్ శంకర్ పేరు మీద ప్రత్యేకంగా అభిషేకాలు అర్చనలు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇంట ఇలా జరగటం బాధాకరమ న్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం కు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు భగవంతుడు ఎప్పుడూ అండగా ఉంటాడని వారికి అంతా మంచే జరుగు తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రమాదంలో గాయ పడ్డ మార్క్ శంకర్ కు ఆ మార్కండేయ స్వామి వారి కృపతో పాటు రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంగా మన ముందుకు తిరిగి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, కూనిశెట్టి మురళీ కృష్ణ,గొడవర్తి నవీన్,బుద్ధా నాగేశ్వరరావు, వెలగా గాయత్రి స్థానిక 12వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో చరిత్ర సృష్టించిన టిడిపి: జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పార్టీ సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ ప్రపంచంలోనే చరిత్ర సృష్టించిందని, ఒక ప్రాంతీయ పార్టీ కోటి సభ్యత్వాలు చేయడం అరుదైన రికార్డు అని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. సింగనపల్లి కాలనీలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేసి, పార్టీ అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదన్నారు.ఈ క్రమంలో పోలవరం నియోజకవర్గంలో 47,200 సభ్యత్వం నమోదు జరగడాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సభ్యత్వ నమోదు కార్డులను ఆయా గ్రామ నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు అందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలును 75% వరకు నెరవేర్చుకుందని, అధికారం చేపట్టిన మరు నెల నుండి పెన్షన్ 4000 రూపాయలు చేసి ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. త్వరలోనే మహిళల ఉచిత బస్సు ప్రయాణం, అమ్మ ఒడి, తదితర సంక్షేమ పథకాలను కూడా ప్రజల ముంగిటకు తీసుకు వస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోని సమస్యలను జిల్లా స్థాయిలో అధికారులతో మాట్లాడి, పరిష్కారానికి కృషి చేస్తామని, తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను రాష్ట్ర కార్యాలయానికి తీర్మానం ద్వారా పంపిస్తామని చెప్పారు. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మరో 30 ఏళ్ల పాటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరాటంకంగా తన పాలన కొనసాగించగలుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం సోంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, పరిమి సత్తిపండు, సుంకవల్లి సాయి, ములిసేట్టి నాగు, అమరవరపు ,అశోక్, గద్దె అబ్బులు, చిలకమూడి సుధాకర్,పాల్గొన్నారు.

## తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం

**- ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయంగా అందిస్తాం"**

**- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి.**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



కూటమి ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, జూన్లో వచ్చే తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వ పెట్టుబడి సాయంగా 20 వేల రూపాయలను అందించడం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం పోతునూరు కొవ్వలి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన పవర్ టెల్లర్లను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తో కలిసి రైతులకు అందించారు. అనంతరం పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గతంలో ఇదే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలు తీర్చాలంటూ తాము ధర్నాలు సైతం కొనసాగించామని, వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు ఎంతో ఆందోళన చెందే వారిని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అంతా కూడా ఎంతో నిశ్చింతగా ఉన్నారని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. దాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించిన 24 గంటల్లోగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యేలాగా చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా జూన్ నుంచి అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ పథకానికి కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలాగా కౌలు రైతుల వివరాలను కూడా పూర్తిస్థాయిలో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అయితే గ్రామాల్లో ఉన్న చిన్నా సన్నకారు కౌలు రైతుల వివరాలు కూడా నమోదయ్యే విధానం అంశంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అంతా కూడా ప్రత్యేక చొరవ చూపించాలి అని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి ప్రతి ఒక్క రైతుకి కూడా చేరినప్పుడే పథకం లక్ష్యం నెరవేరుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక చొరవ చూపి కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. అదేవిధంగా గోదావరి ఆయకట్టుకు చివరన ఉన్నా కూడా దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో గతం కన్నా అత్యధికంగా ఎకరాకు 60 బస్తాలు ధాన్యం పండించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఎకరాకు నిర్ణీత బస్తాల ధాన్యాన్ని మాత్రమే కొంటామంటూ గత ప్రభుత్వాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, అయితే ఈసారి కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారు ఎకరాకు ఎంత పండించినా కూడా ఆఖరి ధాన్యం గింజ వరకు కూడా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజపూడి, గోవిందపురం, వెంగయమ్మపురం, మల్లి శాలలలో పండగ వాతావరణం లో పల్లె పండుగ

### 90 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం రాజపూడి, గోవిందపురం, వెంగయమ్మపురం, మల్లిసాల గ్రామలలో కూటమి ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై 90 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ముందుగా రాజపుడి లో నిర్మించిన గోకులం షెడ్డు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే 25 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో మొదటి విడతగా మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని 70 కోట్ల నిధులతో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అదేవిధంగా నియోజకవర్గం లోని బీటీ రోడ్లు కూడా నిర్మాణం జరుగుతున్నాయని రెండో సంవత్సరంలో సిమెంట్ డ్రైన్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజపూడి 20 లక్షలు, గోవిందపురం 20 లక్షలు, వెంగయమ్మపురం 20 లక్షలు, మల్లిసాల 30 లక్షల రూపాయలతో ఈరోజు సిమెంట్ రోడ్లు పూర్తిచేసుకుని ప్రారంభించుకుంటున్నామని అన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పెన్షన్లు పెంచామని, ఉచిత సిలిండర్ అందిస్తున్నామని, అదేవిధంగా గ్రామీణ రోడ్లు తారు రోడ్లుగా వేయడం జరుగుతుంది. తిమ్మాపురం నుంచి సింగరమ్మ చింతవరకు 8 కోట్ల 25 లక్షలతో రోడ్డు పనులు తొందరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఉంగరాల రాము, రేఖబుల్లి రాజు, సర్పంచులు బుసాల విష్ణు, ఉప్పలపాటి బుల్లబులు, కమ్మిల వెంకటేశ్వరరావు, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, పైడిపాలసూరిబాబు,ఎర్రబాబు వల్లెపు అన్నవరం, కమ్మిల దుర్గాప్రసాద్, పైడిపాల సత్తిబాబు, పంచాయతీరాజ్ డిఇ ఉమాశంకర్, జే ఈ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్అధిక సంఖ్యలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కాకినాడ జిల్లా బాక్సర్స్





ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో బుధవారం పిఠాపురంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ దగ్గర కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాకినాడ జిల్లా స్థాయి బాక్సింగ్ యూత్ మెన్ అండ్ ఉమెన్ ఎంపికులకు కాకి నాడ జిల్లా నలుమూల నుండి 25 మంది పాల్గొనగా 8 మంది ఉమెన్స్ ఇద్దరు మెన్ మొత్తం 10 మంది ఎంపికయ్యారు కాకినాడ జిల్లా నుండి ఎంపికైన బాక్సర్స్ ఈనెల 12. 13 తేదీలలో విశాఖ పట్నంలో ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాక్సింగ్ యూత్ మెన్ అండ్ ఉమెన్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె కృపా రావు కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు ఈ ఎంపికలను పిఠాపురం మున్సిపల్ కౌన్సిలర్స్ రాయుడు శ్రీని వాసరావు అల్లవరపు నగేష్ జిల్లా రగ్బి అసోసియేషన్ సభ్యులు ఇమిడిశెట్టి నాగేంద్రకుమార్ ప్రారంభించారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీలో అభివృద్ధి పనులలో అవినీతి జరగలేదు నగర పంచాయతీ ఏఈ అనూష

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి జరగలేదని ఏఈ అనూష బుధవారం వెల్లడించారు. అవినీతి అధికారుల భరతం పట్టాలి అనే శీర్షికన వచ్చిన వార్తకు స్పందిస్తూ ఆమె ఈ విధంగా ఖండించారు. నగర పంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్ లో నిర్మించిన డ్రైన్ ల విషయంలో గాని శివరాత్రి సందర్భంగా ఏలేరు నది ప్రక్కన నిర్మించిన నిర్మాణాల్లో ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. తాను వచ్చి కొద్ది కాలమే అయిందని తనకంటే ముందుగా అధికారుల హయంలో ఆ పనులు జరిగినట్లుగానే వెల్లడించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా తమకు పనులు క్వాలిటీ గానే జరిగినట్లుగా సర్టిఫికెట్ చేయడం కూడా జరిగిందని అనూష ఈ సందర్భంగా వెల్లడించారు.

## కాండ్రకోట నూకాలమ్మ ను దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ గారికి వేద పండితులు ఆశీర్వచనాలు, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, ఇతర నాయకులు పాల్గొన్నారు

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హైమకి విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు చేయూత



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కట్టోజు ప్రసాద్ కుమారై హైమ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు ప్రత్తిపాడు విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు గానాల గంగాధర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ సంఘం తరపున 16,200 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హైమని ఆర్థికంగా ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందించామని,రానున్న రోజుల్లో ఆమెకు ఏ అవసరం వచ్చినా తామందరూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గానాల గంగాధర్,జిల్లా క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ధరణాలకోట శ్రీను,ఉపాధ్యక్షుడు,ధరణాలకోట. వీరబాబ,ఎ.రమణ తదితరులు పాల్గొన్నారు

## కిడ్నీ బాధితురాలికి చిరు సాయం

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండే రాము శ్రీను తన ప్రథమ కుమార్తె భువనేశ్వరి 18వ పుట్టినరోజు పురస్కరించుకొని ధర్మవరం గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఓ బాధితురాలకు చిరు సాయాన్ని అందించారు. పబ్లిసిటీ ఆశించని రాము శ్రీను ఫోటోలు వద్దన్న అన్న. ఇవి చూసిన దాతలు తప్పనిసరిగా ఆమెకు సయానందిస్తారని అధికార్ న్యూస్ ఏపీ ఎండి అధికార్ సూచనతో ఫోటోలకు అంగీకరించారు. ప్రతి సంవత్సరం రాము శ్రీను కుమార్తెలు భువనేశ్వరి, కీర్తన, కుమారుడు కార్తీక్ సాయి మణికంఠ పుట్టినరోజులు జరుపుతూ ఏదో స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేసే పరిస్థితి ఉండేది. ఇదే కోవలం ఈరోజు తన కుమార్తె భువనేశ్వరి పుట్టినరోజు కు ఇటీవల వాట్సప్ గ్రూపులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆమెను ఆదుకోండి అంటూ వచ్చిన మెసేజ్లను చూసి ఏలేశ్వరం నుండి ధర్మవరం వెళ్లి ఈ యొక్క బాధితురాలి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి ఏ సమస్య వచ్చినా మీ వెంట మేమున్నామంటూ ధైర్యాన్ని ఇచ్చి కొంత సొమ్మును వారికి ఇచ్చి సాయం అందించారు. ఈ సందర్భంగా అధికార్, రాము శ్రీను టీం సభ్యులు పంపన సూరిబాబు, కదలి సత్యనారాయణ వారి వెంట ఉన్నారు

## గోవిందపురం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం



ప్రజా భూమి జగ్గంపేట

గోవిందపురం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించి ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొల్లు బాబురావు , గొట్టుముక్కల నాని ,కమ్మిల దుర్గాప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ కొల్లు రామకృష్ణ , గ్రామ పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి యేసు ధర్మరాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్నెపల్లి సుబ్రమణ్యం, హనుమంతు పద్మనాభం, కొల్లు చంటి బాబు , ద్వారపూడి శివకుమార్, ఈపి బుజ్జి, రేపల్లి చందు పాల్గొన్నారు....

## కోటనందూరులో యనమల దివ్య ప్రజాదర్బార్ పరిష్కార దిశగా ప్రజా సమస్యలు

ప్రజాభూమి తుని



ప్రజలకు జవాబు దారీగా అధికార యంత్రాగం ఉండాలని, ప్రజాసమస్యలకు కాలపరిమితి నిర్దేశించి పరిష్కరించాలని తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశించారు.గ్రీవెన్స్ లో భాగంగా ఇవాళ మండల కేంద్రం కోటనందూరులో ఆమె ప్రజాదర్బార్ ను నిర్వహించారు.ఎమ్మెల్యే దృష్టికి వెళ్తే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతాయన్న నమ్మకం గూడుగట్టుకున్న ప్రజలు ప్రజా దర్బార్ కు వచ్చారు.యనమల దివ్య కు వినతులు అందించి తమ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని వేడుకున్నారు.ప్రతి ఆర్జీదారుడితో చాలా ఓపికగా విన్న యనమల దివ్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత శాఖాధిపతుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్,లోవ చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, వెలగా వెంకట కృష్ణారావు,బోడపాటి సత్యనారాయణ ,పెనుమచ్చ నాగేశ్వరరావు, అంకారెడ్డి రాజశేషు,పెనుమచ్చ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుమారుడు ఆయురారోగ్యాలతో జీవించాలని పాతగయ్య క్షేత్రంలో మృత్యుంజయం హెూమం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పాత గేయ క్షేత్రంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు రంగీల ఉదయ శ్రీనివాస్ జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ నిన్న సింగపూర్ లోని ఒక స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ అదే స్కూల్లో చదువుతూ ఉండడం ప్రమాదవశాత్తు అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ కి గాయాలు తగలడం సింగపూర్ లోనే హాస్పిటల్ కి తీసుకెళ్లి అక్కడే వైద్యం చేయించడం జరిగింది ప్రస్తుతం మార్కు శంకర్ సింగపూర్ లోని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు మార్క్ శంకర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యం తో ఇంటికి వెళ్లాలని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పిఠాపురం పాదగయ క్షేత్రం నందు కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు మార్క్ శంకర్ పేరుమీద మహా రుద్రాభిషేకం, సూర్య నమస్కారములు, మృత్యుంజయ హెూమం జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకినాడపార్లమెంట్ సభ్యులు ఉదయ శ్రీనివాస్ పిఏ చక్రి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అటహాసంగా ప్రారంభమైన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పిఠాపురం మండలం మల్లం గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం టీం సభ్యులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో గతంలో వాలీబాల్ ఫోటీలను నిర్వహించడం జరిగిందని, జిల్లా స్థాయిలో అంబేద్కర్ జయంతిని పరిష్కరించుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అంబేద్కర్ ఉత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించే దుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ దాట్ల సూరిబాబు, ఎద్దు సుబ్రమణ్యం, అంగులూరు నూకరాజు, దుర్గాడ సత్తిబాబు, కల్దరి లచ్చబాబు, కాల్దర్ రాంబాబు, యూత్ సభ్యులు ఎద్దు వీరబాబు, దుర్గాడ వీరేంద్ర కుమార్, ఎద్దు సుభాష్, అమోస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించిన ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజాభూమి తుని





నిరుపేదలకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వంతో పాటు సంస్థలు కూడ ముందుకు రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.కవలపాడులో
వాసవీ చారిటిబుల్ ట్రస్ట్, వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్,వాసవీ సీనియర్స్ క్లబ్,అవోగా సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య వికాస్,గర్భాశయం, రొమ్ము క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఇలా వైద్య శిబిరాలు ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు,యనమల రాజేష్,ఇనుగంటి సత్యనారాయణ,సుర్ల లోవరాజు,కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, మల్ల గణేష్, కుచ్చర్లపాటి రూపాదేవి , పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్ ప్రొగ్రాం చైర్మన్ కోట్ల వెంకటరమణ,కుసుమంచి వాసు,దాసరి నూకయ్య శెట్టి,కడిమిశెట్టి సూర్య ప్రకాష్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

## మల్లి సాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### 30 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం లో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో కొనసాగుతుంది. జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేయడంతో ముందుగా కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం 30లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం లక్ష్మణరావు, ఎంపీటీసీకనవరెడ్డి రామకృష్ణ సూర్య కుమారి, ముంద్రు ఎర్రబాబు, పైడిపాల సత్తిబాబు, తొట్టిపూడి నాగేశ్వరరావు, సర్వసిద్ధి రాము, సియాదుల పెద్దకాపు, పల్లికొండ భద్రం, కానవరెడ్డి శ్రీను, తోగరు యేసు అధిక సంఖ్యలో మల్లిశాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పదవీ కాలంలో పనిచేసిన విజయాలే ప్రేరణగా నిలుస్తాయి

### జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం




పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు విజయాలు ప్రేరణగా నిలుస్తాయని అంబెద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అన్నారు.జిల్లా మత్స్య శాఖ అధికారిగాపని చేసి పదవీ విరమణ చేసిన మత్స్య శాఖ జె డి గా పనిచేసిన నెలకుర్తి శ్రీనివాసరావు పదవీ విరమణ వీడ్కోలు సభ బుధవారము కలెక్టర్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహిం చారు ఈ. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన 33 సంవత్సరాల పాటు చేసిన కృషి, నిబద్ధత, ప్రజాప్ర యోజనాల పట్ల చూపిన అంకిత భావం ఎల్లప్పు డూ గుర్తుండిపోతుంద న్నారు. మృదుస్వభావి కష్టపడేతత్వం అంకిత భావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు చూరగోన్నా రన్నారు ఆయన పదవీ కాలంలో సాధించిన విజయాలు శాఖ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆయన సముపార్జించిన అమూల్యమైన జ్ఞానాన్ని శాఖలో అందరికీ పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్నేహశీలి నిగర్విగా రేయింబవళ్లు ఎంతగానో శ్రమించి ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశార న్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రకారం నడుచుకునే వారిని తెలిపారు. ఆయన సేవలు నేటి తరానికి ఆదర్శ ప్రాయంగా నిలుస్తాయన్నారు. ఆర్డీవో కే మాధవి మాట్లాడుతూ
మీ రిటైర్మెంట్ అనంతరం జీవితం ఆరోగ్యం, ఆనం దం, శాంతితో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు.ఆయన అనుభవం, స్ఫూర్తి తదుపరి నవ తరాల కు మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నా మన్నారు. కలెక్టరేట్ పరి పాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడు తూ తుఫాన్లు గోదావరి వరదలు సమయంలో సమయస్ఫూర్తితో విపత్తుల నిర్వహణలో కీలకపాత్ర పోషించి ఎటువంటి నష్టాలకు తావు లేకుండా వ్యవ హరించిన ఘనత ఆయనదన్నారు
పలు వురు మత్స్య శాఖ అధికారులు మరియు సిబ్బంది మాట్లాడుతూ మత్స్య శాఖలో 33 సంవత్సరాల అను భవంతో, అంకిత భావంతో, నిబద్ధతతో జిల్లా అభివృద్ధికి అమూ ల్యమైన సేవలందిం చారన్నారు.గత కొన్ని సంవత్సరాలు గా మత్స్య వ్యవసాయ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం కోసం అధికారి చేసిన కృషి మాటల్లో చెప్పలేని వని ఎప్పుడూ ముందుం డి సమస్యలను పరిష్క రించడం, సాంకేతికతను ప్రోత్సహించడం, సహచ రులను ప్రోత్సహిం చడం వంటి విశేష గుణాలు కలిగిన అధికారిగా నిలిసా రన్నారు. పదవీ విరమణ చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ తన సర్వీస్ అనుభవాలను ఎదుర్కొన్న సవాళ్లను సభలో వివరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డ్వామా పిడి మధు సూదన్, డిఎం అండ్ హెచ్ ఓ, దుర్గారావు దొర, సిపిఓ వెంకటేశ్వర్లు, ఎల్ డి ఎం కేశవ వర్మ, మత్స్యకార సంఘాల ప్రతినిధులు మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## మెన్యూ ప్రకారం పోషకాహార స్థాయినిమెరుగు పరచాలి

ప్రజాభూమి అమలాపురం



మెనూ ప్రకారం ఆహార పదార్థాలను రుచికరంగా తయారుచేసి పోషకాహార స్థాయిని మెరుగు పరచాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ సూచించారు. బుధవారం స్థానిక మెట్లకాలనీ లోని కోడ్ నెంబర్ 282 అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన జిల్లా అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రికార్డులు తనిఖీ చేసి లబ్ధిదారులకు అందవలసిన మెన్యూ వివరాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రాయపురెడ్డి లక్ష్మీ సంధ్య అనే బాలింతకు స్వయంగా ఫోన్ చేసి ఈ అంగన్వాడి కేంద్రం నుండి మీకు అందవలసిన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు సవ్యంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకున్నారు. గుడ్లు కొన్ని సందర్భాలలో సకాలంలో అంగన్వాడీ కేంద్రానికి సరఫరా కావడంలేదని అందువల్లే లబ్ధిదారులకు అందివ్వడంలో కొంతమేర జాప్యం అవుతుందని తెలిసిందని అటువంటి ఇబ్బంది ఏమైనా ఉంటే తమకు తెలియజేయాల ని అంగన్వాడి టీచర్ విజయ కు సూచించారు. ప్రస్తుతం అంతా సక్రమంగానే సరఫరా జరుగుతోందని కమిషన్ సభ్యులకు అంగన్వాడీ టీచర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అడపా ఉదయభాస్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కుమారి బాల సరస్వతి, తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ రాజేష్ డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



ప్రజాభూమి గోకవరం :

మండల కేంద్రమైన గోకవరంలో డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ యొక్క సర్వ సభ్య సమావేశం బుధవారం స్థానిక ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆదిత్య హాస్పిటల్ ప్రాంగణంలో, మాజీ జడ్పీటీసీ సభ్యులు బోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం రూరల్ ఔషధ తనిఖీ అధికారిణి పి. కళ్యాణి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఔషధక్రియ విక్రయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఔషధ విక్రయాల్లో షెడ్యూల్ హెచ్, హెచ్1 మరియు ఎన్ ఆర్ ఎక్స్ మందులు విక్రయించు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటిని భద్రపరిచే విధానము, వాటికి అవసరమగు పుస్తకాలు, నిర్వహించు పద్ధతి, వీటిని అతిక్రమిస్తే వచ్చే నష్టాలు, శిక్షలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి జగదీష్ అధిక సంఖ్యలో కెమిస్టులు పాల్గొన్నారు..

## రాజమండ్రి ఆసెట్ వారి ఆర్థిక సహాయంతో ఉచిత టైలరింగ్ సెంటర్ ప్రారంభం



ప్రజాభూమి అమలాపురం

అమలాపురం సమీపంలోని సరిపల్లి తామరచెరువు వద్ద ఆల్ ఇండియా ఓ ఎన్ జిసి ఎస్ సి ఎసి టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ రాజమండ్రి ఆసెట్ వారి ఆర్థిక సహాయంతో ఉచిత టైలరింగ్ సెంటర్ బుధవారము ప్రారంభించారు . గెడ్డం స్వరూప బాబు అధ్యక్షత వహించారు. ఆసెట్ చైర్మన్ కొమ్ము సత్యనారాయణ సెంటర్ ను ప్రారంభించారు . 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వ నున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోఆసెట్ కార్యదర్శి రవీంద్ర న్వనవత్ సి ఇ సి రాజ్ కుమార్ కాశి శ్రీనివాసరావు గెడ్డం గోపాలరావు ఎన్ బెంరాయ్ ఎన్ జి ఒ చైర్మన్ ధర్మశాల తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు పై కేసు నమోదు దర్యాప్తు! పోలీసులు అదుపులో కమిటీ మెంబర్లు , బాణసంచా తయారీదారుడు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మార్కెట్ సెంటర్ నందు మంగళవారం రాత్రి జరిగిన బాణాసంచా పేలుడు పై రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ,టెంపుల్ మార్కెట్ సెంటర్ నందు స్వామివారి కల్యాణం ముగిసిన సందర్భంగా రాత్రి బాణసంచా కార్యక్రమం గుడి ఎదురుగా గల కొత్తగా నిర్మించబడి నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డ్ నందు బాణాసంచా పేలుడు సంభవించిందని పేర్కొన్నారు ఇక్కడ కార్యక్రమాలు జరిగిన అనంతరం పేల్చిన బాణసంచా ధ్వని తీవ్రతకు చుట్టుపక్కల షాపుల్లో ఉన్న గాజు ఐటమ్స్,ఇంటి డోర్ లు, బస్సులు అద్దాలు,ఇంటి సీలింగ్ లు పగిలినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసును నమోదు చేయండజరిగిందన్నారు.జరిగిన నష్టానికి కారణమైన ఆలయ కమిటీ మెంబర్లు తోపాటు , ద్రాక్షారామానికి చెందిన బాణాసంచా తయారీ దారుడు శ్రీ ఆంజనేయ ఫైర్ వర్క్ దావులూరు శివలను అదుపులోనికి తీసుకొని వారిపై పలు క్రైమ్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.అయితే ఈ సంఘటనలో ఎవరికి,ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు.

## పెనుప్రమాదం - తప్పిన ముప్పు!బీభత్సం సృష్టించిన బాణసంచా కాల్పులు

**లక్షల్లో ఆస్తి నష్టం స్వల్ప గాయాలతో బయటపడ్డ పలువురు.**

**గృహాలు, వ్యాపారసంస్థలకు అమర్చుకున్న గాజు పరికరాలు ధ్వంసం.**

**వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఘటన.**


ప్రజాభూమి,రామచంద్రపురం.











రామచంద్రపురం మార్కెట్ సెంటర్లో మంగళవారం రాత్రి క్షణికానందం కోసం కాల్చిన బాణాసంచా కారణంగా పేలుడు పెను ప్రమాదాన్ని కలిగించి బీభత్సాన్ని సృష్టించింది.దీంతో ఆప్రాంత పరిసర ప్రజలకు అర్ధరాత్రి ఏమి జరిగిందో తెలియని అయోమయ పరిస్థితిలో షాక్ కు గురయ్యారు . మంగళవారం రాత్రి శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా సమకూర్చి, కాలుస్తున్న సందర్భంలో అనుకోని విధంగా ఒకేసారి బాణాసంచా అంటుకోవడంతో పెద్ద ఎత్తున శబ్దాలతో పరిసర ప్రాంతాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ సంఘటనలో పలువురు గాయపడి ప్రాణాలతో బయటపడ్డారు. ఈసంఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లో ఇల్లు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, సినిమా థియేటర్లు ఉండటంతో ఆభారీ శబ్దానికి పలు వస్తువులు, గృహాలకు, వ్యాపార సముదాయాలకు ఏర్పాటు చేసుకున్న గాజు అద్దాలు ,గాజుపరికరాలు , బస్సుల అద్దాలు వంటివి ఎన్నో పగిలి పటాపంచలై ఆపరిసరప్రాతాలు క్షణాల్లో బీభత్సం సృష్టించిన పరిస్థితి నెలకొంది.. మెయిన్ రోడ్డులో ఉన్న భవనాలకు అమర్చిన ఖరీదైన అద్దాలు సైతం పగిలిపోయాయి. ఒక బిల్డింగ్ కు సీలింగ్ సైతం ఊడిపోవటం పేలుడు తీవ్రత ఏస్థాయిలో జరిగిందో ఊహించవచ్చు. ప్రమాదం అర్ధరాత్రి జరగటంతో ప్రజలు ఏంజరుగుతుందో తెలియక షాక్ కు గురయ్యారు. మార్కెట్ సెంటర్లో తాపిమేస్త్రుల సంఘ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వ హిస్తుంటారు .అదే రీతిలో మంగళవారం ఇక్కడ జాగారం నిర్వహించి అనంతరం బాణసంచా కాల్పులు జరిపారు.అదిక మొత్తంలో పేలుడు పదార్థాలు వినియోగించడంతో ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కొందరికి గాయాలు మినహా ఎలాంటి ప్రాణానస్థం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు. అయితే ఇలాంటి కార్యక్రమాన్ని జరుపు కోదలిచిన నిర్వాహకులు అప్రమత్తంగా ఉండకపోవడంతో ఎలాంటి ప్రాణాష్టం జరగకపోయినా ఆ పరిసర ప్రాంతాల్లో మాత్రం ఈ పేలుడు భయానక పరిస్థితి ఏర్పడి భారీస్థాయిలో ఆస్తి నష్టం వాటిల్లి పరిసర ప్రాంత ప్రజలను మాత్రం భయభ్రాంతులకు గురిచేసింది.

**నష్టపరిహారం కోసం బాదితులు ఆందోళన.**

ఇది ఇలా ఉండగా మంగళవారం రాత్రి జరిగిన పెను ప్రమాదానికి గురైన తమ ఇళ్ళకు అమర్చిన గాజు అద్దాలు, విద్యాసంస్థల్లో ఫర్నిచర్ కంప్యూటర్లు సైతం ధ్వంసం కావడంతో బాధితులు మాత్రం ఈసంఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ఆస్తులు విధ్వంసం కావడంతొ మాకు ఎవరు నష్టపరహరంఇస్తారని ప్రశ్నిస్తు న్నారు. అలాగే బస్సు అద్దాలు పలుచోట్ల ఇళ్లల్లో అమర్చుకున్న సీలింగ్ సైతం ధ్వంసం కావడం పేలుడు ఏ స్థాయిలో ఉందో అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపీ బాధ్యులను శిక్షించాలని ఈ సందర్భంగా బాధితులు కోరుతున్నారు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని పరిసర ప్రాంతాల సైతం ముక్తకంఠంతో చెబుతున్నారు.

## బాణాసంచా పేలుడు ప్రాంతాన్ని పరిశీలించిన కూటమి నేతలు

**పేలుడు వివరాలు మంత్రి సుభాష్ దృష్టికి . ఏమేర నష్టం వాటిల్లిందో అంచనాలు.**

ప్రజాభూమి, రామచంద్రాపురం.



రామచంద్రపురం మార్కెట్ సెంటర్లో జరిగిన బాణాసంచా పేలుడు జరిగిన ప్రాంతాన్ని పలువురు కూటమికి చెందిన నేతలు పరిశీలించారు. ఈ మేరకు సంఘర్షణ విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం , రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు బుదవారం సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లిరాత్రి పరిస్థితిని సమీక్షించి స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు . దీంతో విషయం అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ కు తెలియడంతో ఆయన ఆదేశానుసారం ప్రమాద స్థలాన్ని సందర్శించి, వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఏ మేర నష్టం వాటిల్లిందో అంచనా వేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్ సెంటర్లో తాపిమేస్త్రి లు ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వ హిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో కొందరికి గాయాలు మినహా ఎలాంటి ప్రాణానస్థం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దేవుడే రక్షించాడు అంటూ కీర్తించారు. బాణాసంచా పేలుడు వివరాలను మంత్రి సుభాష్ కి తెలియజేశామని ఈ సందర్భంగా సత్యం తెలిపారు. ఇలాంటి సమయంలో కార్యక్రమ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ నాయుడు, , కూటమి నాయకులు, పోలీస్, ఫైర్, రెవిన్యూ ఇతర శాఖల అధికారులు కూడా సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు.

## బాణసంచా పేలుడు నష్టం 18.20. లక్షలు. రామచంద్రపురం ఆర్డీవో అఖిల

ప్రజాభూమి,రామచంద్రపురం.





రామచంద్రపురం పట్టణంలో గల మార్కెట్ సెంటర్ నందు సంభవించిన బాణసంచా పేలుడులో సుమారు 18 లక్షల ఇరవై వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడం జరిగిందని ఆర్డిఓ దేవరకొండ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం సంఘటన స్థలాన్ని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. రామచంద్రపురం టౌన్, 23వ వార్డ్, చెరువు గట్టు సెంట్లలో య.0.50 సెంట్లు భూమి నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమీటీ మెంబర్లు ఏకాదశి పర్వదినం సందర్భముగా, మంగళవారం రాత్రి గం.1.00 నుండి గం.1.30 నిమిషముల మధ్య కాలములో ప్రేలుడు పదార్ధములతో బాణా సంచా నిర్వహించుట వలన ప్రేలుడు యొక్క విస్ఫోటనం సంభవించి, దాని ప్రభావంతో విస్ఫోటనం యొక్క తీవ్రత కారణముగా షాపులు, విద్యాసంస్థ, సినీ థియేటర్లు మరియు బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ కార్యాలయము యొక్క కిటికీలు గ్లాస్ తలుపులు,ల్యాబ్ తలుపులు ,పర్సనల్ కంప్యూటర్లు తదితర ఇతర వస్తువులు ధ్వంసమైన కారణముగా బాధితులకు సుమారు పద్దెనిమిది లక్షల ఇరవేల రూపాయలు నష్టము వాటిల్లి ఉండవచ్చునని అంచనా వేసినట్లు తెలిపారు.అలాగే విస్ఫోటనంలో ఏవిధమైన జంతు మనుష్య ప్రాణ నష్టము జరగలేదని ఆర్డీవో అఖిల పేర్కొన్నారు.ప్రేలుడు సంఘటన జరిగిన స్థలం పరిశీలించి విషయాన్ని తెలియజేశారు.

## సర్పంచ్ సతీష్ రావు సచివాలయం అదికారులకు సత్కారం.

ప్రజాభూమి,రామచంద్రపురం.





డా: బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ కార్యదర్శిగా గ్రేడ్ ఫైవ్ నుండి గ్రేడ్ ఫోర్ గా ప్రమోషన్ పొంది బుధవారం బాధ్యతలు స్వీకరించిన కాశి రాకేష్ కుమార్ కి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఇటివల బదిలీ మీద హసన్ బాద గ్రామ వి ఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన నరహరిశెట్టి సత్యబాబు ,అదేవిధంగా ఉండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉంటూ హసన్ బాద గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాసుకి విడ్కోలు పలుకుతూ వారిని కూడా సర్పంచ్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గతంలో పనిచేసిన కార్యదర్శులు, ప్రస్తుత సచివాలయ సిబ్బంది ఎంతగానో సహకరించారని, క్రొత్తగా బాధ్యతలు స్వీకరించిన సెక్రటరీ కాశి రాకేష్ కుమార్ కూడా గ్రామాభివృద్ధికి, కార్య నిర్వహణలో పూర్తి సహకారాన్ని అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సెక్రటరీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పూర్తి అవగాహన కలిగిన సర్పంచ్ కు నాపూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు.వి ఆర్ ఓ నరహరిశెట్టి సత్తిబాబు ,ఇంచార్జీ సెక్రటరీ శ్రీనివాసు మాట్లాడుతూ ఈ గ్రామంలో పనిచేయడం పట్ల వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈరోజు హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సచివాలయ సిబ్బంది కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపిలో కుటుంబ సాధికార సారధులు నియామకం పై అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట

పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోకవరం మండల కుటుంబ సాధికాక సారధుల నియామకంపై అవగాహన సదస్సు గోకవరంమండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జ్?లుగా ఒక పురుషుడు, ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి చేరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని దీనికి అనుకూలంగా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇంచార్జ్?లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామని తెలిపారు. సాధికార సారథులుగా పురుషులతో సమానంగా మహిళలతూ సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడప



భరత్ బాబు, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, మల్లవరం, తిరుమలాయపాలెం సర్పంచ్ లు యిడుదల లక్ష్మీ అర్జున్ రావు, పురం శెట్టి శివాజీ, గోకవరం మండల నాయకులు పిల్ల అర్జున సారది, ఎస్ బాబు, గోకవరం మండలం లోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ఒంటిమిట్ట కోదండరామ స్వామి వారి కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ఈనెల 11వ తేదీ జరుగు కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సతీమణి భువనేశ్వరి కళ్యాణానికి హాజరవుతున్న సందర్భంగా అలాగే కళ్యాణానికి వేలమంది వచ్చే భక్తుల కొరుకు బందోబస్తు ఏర్పాట్లు పై కళ్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న కడప జిల్లా ఎస్పీ.. జిల్లా కలెక్టర సీఎం సెక్యూరిటీ ఆఫీసర్ కళ్యాణం ప్రాంగణాన్ని పరిశీలించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ 11వ తేదీన ఏర్పాటుపై మీడియాకు జిల్లా కలెక్టర్ శ్రీధర్. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సీఎం సెక్యూరిటీ ఆఫీసర్ రమణ .. టీటీడీ జేఈవో వీర బ్రహ్మం పాల్గొన్నారు మీడియాతో కలెక్టర్,ఎస్పీ కళ్యాణము ఏర్పాటు గురించి వివరించారు.

## అనర్ధదాయక వ్యర్థాల పట్ల అప్రమత్తత అవసరం - ప్రిన్సిపాల్ డా.సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



అనర్ధదాయక వ్యర్థాల పట్ల అప్రమత్తత అవసరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆ కళాశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల మీద విధ్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు మరల ఉపయోగించ కూండా పారవేసినప్పుడు వీటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలంటారని తెలిపారు. వీటి ద్వారా భూమి, నీరు, వాతావరణం కలుషితమై పర్యావరణానికి పెను ముప్పుగా మారుతుందన్నారు. దీంతో వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుందన్నారు. వీటిని నివారించేందుకు పునరుత్పాదన చేయడం, వాడకం తగ్గించడం, మరల ఉపయోగించడం చేయాలన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల డస్ట్ బిన్ లను తయారు చేసి ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేశారు. వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేసి కాలుష్య నివారణకు దోహదం చేయాలని ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ విధ్యార్థులను దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదండరామ స్వామిని దర్శించుకున్న రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలో అత్యంత వైభవంగా జరుగుతున్న కోదండరామయ్య వార్షిక .బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి కోదండ రామస్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అంతరాలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన వేద పండితులు ...దర్శనానంతరం రంగ మండపంలో తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డివైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బ్యాంకు శివారెడ్డి, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కూండ్ల ఓబుల్ రెడ్డి, కొండమాచపల్లి సర్పంచ్ మెరువ శివ నారాయణ, సయ్యద్ జాకీర్ హుస్సేన్, మలిరెడ్డి, రవి రెడ్డి, భారీగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల జ్ఞాపకార్థం.. మజ్జిగ చలివేంద్రం

### మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని విజయ పాలకేంద్రం వద్ద అన్నా చెల్లెలు రామిరెడ్డి జనార్దన్ రెడ్డి, బండి నాగరత్నం ల జ్ఞాపకార్థం బండి రామకృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేం దుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు. ఈ సందర్భంగా విజయ పాలకేంద్రం యజమాని బండి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ తన భార్య , బావమరిది జ్ఞాపకార్థం గత ఐదు సంవత్సరాల నుంచి నెల రోజులపాటు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బండి ప్రదీప్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని కోతి సమాధి సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించనున్న ట్లు అయ్యప్పస్వామి దేవస్థాన నిర్వాహకుడు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలుపుతూ శుక్రవారం తెల్లవారుజామున 5గంటల నుండి పంచామృతా భిషేకంతోపాటు తోమాల అలంకరణ,విశేష పూజలు ఉంటాయన్నా రు. అలాగే 8గంటల నుండి హోమాలు నిర్వహించి సాయంత్రం 6గంటలకు భజన కార్యక్రమం నిర్వ హించి భక్తులకు అల్పాహారం అందించడం జరుగు తుందన్నారు. కావున భక్తులు అయ్యప్పస్వామి దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు.

## వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

ప్రజభూమి పులివెందుల టౌన్

లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సభలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కీర్తిశేషులు జూటూరు నారాయణరెడ్డి కుమారుని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు జూటూరు కృష్ణవేణి జూటూరు గంగిరెడ్డిలు వృద్ధులకు బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వృద్ధాశ్రమాలలో వృద్ధులకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## ఒంటిమిట్ట శ్రీసీతా రాముల కల్యాణానికి తిరుమల లడ్డూ సిద్ధం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి.తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ - 2లో బుధవారం శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్ నిర్వహించారు.డిప్యూటీ ఈవో (జనరల్) శ్రీ శివప్రసాద్, ఏఈవో శ్రీ బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు.కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## బిడ్డఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది- సిడిపిఓ వి.సునీత

### - పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజాభూమి, వేంపల్లె



గర్భధారణ మొదలు బిడ్డకు రెండేళ్ల వయసు వరకు వెయ్యి రోజుల సమయం అత్యంత ముఖ్యమైందని, తల్లికి బిడ్డకీ తీసుకునే సంరక్షణ బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది అని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. బుధవారం చింతలమడుగుపల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కాల వ్యవధిలో బిడ్డ మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుంద న్నారు. పిల్లల రోగనిరోధక శక్తి, ఎదుగుదల, సమగ్రాభి వృద్ధి ఆ వెయ్యి రోజుల వ్యవధిలోనే రూపు దిద్దుకుంటాయన్నారు. అందుకు తల్లులు కూడా తాము తీసుకునే ఆహారం పట్ల, పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని, గర్భం ధరించిన తర్వాత పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి రక్త హీనతకు గురికాకుండా పుట్టబోయే బిడ్డ తక్కువ బరువు, రక్తహీనతతో పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆ తర్వాత అనుభంధ ఆహారం అందించాలన్నారు. వయసు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించి వైద్యులచే పరిక్షలు చేయించి లోప పోషణ నుండి విముక్తి కల్పించేందుకు అంగన్వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తల్లులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వంచే రూపొందిన పోషణ ట్రాకర్ యాప్ నందు లబ్ధిదారులే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఫకృద్దీన్, అంగన్వాడీ సూపర్వైజర్ స్వర్ణలత, సచివాలయ సిహెచ్సీ అధికారి బసవయ్య, ఏఎన్ఎం అంజలి, ఆశాలు జమీన, లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు దిల్షాద్, రామకుమారి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి దర్శించుకున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట కోదండ బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం కడప ఎంపీ అవినాష్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, కోదండ రామస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి టిటిడి అధికారులు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం తెలుపగాదర్శనానంతరం ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కడప ఎంపీ, కడప మేయర్, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ...రామాలయం బయట ఎంపీ అవినాష్ రెడ్డికి , సురేష్ బాబుకు గజమాలలు, శాలవాళ్ళతో స్వాగతం పలుకగా ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయ కులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బా రెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ బ్యాంకు శివారెడ్డి, నందకిషోర్ రెడ్డి, సాంబశివరెడ్డి, సయ్యద్ జాకీర్ హుస్సేన్ భారీగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కూడలిలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ..

గృహ అవసరాల కు వినియోగించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్ధిదారులకు 50 రూపాయలు పెంపు దారుణం అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరాలైన గ్యాస్ ధరను పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమే అన్నారు. ఇప్పటికే సామాన్య మద్దతు ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటే రీతిలో ఉన్న పరిస్థితులలో ఇప్పుడు ఈ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం మరింత భారం అయ్యే పరిస్థితి కనబడుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది అని కాబట్టి పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని వారు అన్నారు. అదేవిధంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినందున అందుకు అనుగుణంగా ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాల్సింది పోయి ఎక్సైజ్ ఇంకా ఇప్పించి కేంద్ర ప్రభుత్వం తన ఖజానాలో వేసుకోవడం దారుణం అన్నారు. పైగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని ప్రచారం చేసుకోవడం ప్రజలను మభ్యపరచడమే అని వారు అన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురుల ధరలు పెంచినప్పుడు పెంచడం తగించినప్పుడు ముడిచములు ధరలు తగ్గినప్పుడు కూడా పెంచడం ప్రజలను వంచించడమేనని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి పెంచినటువంటి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రజలతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు సిద్ధమవుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్, వీరనారాయణ, రమణ, ఆనందరావు, ఆంజనేయులు, చినబ్బి, రామ కృష్ణ రెడ్డి, చక్రవర్తి, ఆటో యునియన్ నాయకులు పాల్గొన్నారు.

## కోదండరాముని బ్రహ్మోత్సవాల అత్యంత అద్భుతంగా నిర్వహిస్తాం

### - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంను బుధవారం కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి సతీమణి కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కుటుంబ సమేతంగా కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి సీఎం చంద్రబాబు నాయుడు, వారి సతీమణి భువనేశ్వరి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, ఒంటిమిట్ట మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ పిడుగు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు మధు సూదన్ రెడ్డి ఎంపీటీసీ సుంకేసుల భాష. రఘురామిరెడ్డి, దిలీపు, వినోద్ రెడ్డి, సాలాబాదు బుజ్జీ. చెరువు సంఘము ఉపాధ్యక్షులు కట్ట యానాదయ, మండల పరిధిలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.

## దేవాలయానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల


అనంతపురం జిల్లాగుంతకల్లు పట్టణం కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఏ ఈ ఓ వెంకటేశ్వ రుడు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, అర్చకులు ఆనంతచార్యులు స్వామి , చక్రవర్తి స్వామి , హరి స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి దుశ్శాలవాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం దేవస్థానానికి కూరగాయల రవాణా చేసేందుకు నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేసేందుకు లక్ష రూపాయల చెక్కును దేవస్థాన అధికారులకు విరాళంగా అందజేశారు. ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన చెక్కును దేవస్థానం అధికారులకు అందజేశారు.



## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఇన్నోవా వాహనం వ్యక్తికి స్వల్ప గాయాలు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పుల్లారెడ్డి హాస్పిటల్ సమీపంలో అర్ధరాత్రి ఇన్నోవా వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హరికృష్ణ అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి పులివెందుల నగిరిగుట్టకు చెందిన హరికృష్ణ ఇన్నోవా వాహనం లో పని నిమిత్తం వీరపునాయుని పల్లె గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా పుల్లారెడ్డి హాస్పిటల్ సమీ పంలోకి రాగానే నిద్రమత్తులో విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హరికృష్ణ వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈ ప్రమాదం లో విద్యుత్ స్తంభం పూర్తిగా దెబ్బ తినడంతో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తానని వాహన యజమాని అధికారుల ముందు చెప్పినట్లు సమాచారం.



ప్రజాభూమి



## గంజాయి ముఠా అరెస్ట్ : వివరాలు తెలిపిన డిఎస్పీ నాగరాజు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ ప్రాంతంలో పలుచోట్ల గంజాయి విక్రయిస్తున్న వారిని మరియు కొనుగోలు చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న సుమారు 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలిపారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ దామోదర్ మార్గ నిర్దేశంలో ఇటీవల గంజాయి కదలికలపై నిఘా పెంచామని, సిఐ సుబ్బారావు చాకచక్యంగా వ్యవహరించారని,ఈ నేపథ్యంలో గంజాయి ముఠాను అరెస్ట్ చేశామని వారి వివరాలు వెల్లడించారు. గోపీనాథ్ అనే వ్యక్తి విశాఖపట్నం తదితర ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో ఉన్న తన అనుచరులు ఇమ్రాన్, తిరుమలయ్య కు సరఫరా చేసి అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. గంజాయి వ్యవహారంలో విద్యార్థులుఉండడంశోచనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులే టార్గెట్ గా చిన్న చిన్న పొట్లాలు చేసి ఎవరికీ అనుమానం రాకుండా విక్రయిస్తున్నారని వెల్లడించారు. మార్కాపురం ప్రాంతంలో కొద్ది రోజులుగా విద్యార్థులు యువత గంజాయి మత్తుకు బానిసైనట్లు నిఘా వ్యవస్థ పోలీసుల దృష్టికి తీసుకు వచ్చింది. ఈ విలేకరుల సమావేశంలో సీఐ సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, రాజమోహన్, అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేశా మానవతా సేవా సంస్థ సభ్యురాలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాఖలోని మహిళ సభ్యుల తీరు అందరికీ ఆదర్శనీయం. ఒక ఫోన్ కాల్ తో ఒక గర్భిణీ ప్రాణాన్ని రక్షించిన ఈ మహిళ అభినందనీయురాలు.మార్కాపురం ఏరియా హాస్పిటల్ లో గర్భిణికి రక్తం అవసరం అనే ఒక ఫోన్ కాల్ తో మార్కాపురం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన సభ్యురాలు జవహర్ నగర్ కాలనీలో నివాసం ఉండే ఏరువ శ్యామలాదేవి స్పందించిన తీరు అందరికీ ఆదర్శనీయం. దొనకొండ మండలం దొనకొండ గ్రామానికి చెందిన మేరీ అనే మహిళ ప్రసవం కోసం ఆస్పత్రిలో చేరింది. ఆవిడకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ రక్తం కావాలి అని డాక్టర్లు తెలియజేశారు. ఈ సమాచారాన్ని మానవతా సభ్యులైన పివి కృష్ణారావు కి తెలియగా మానవత మార్కాపురం శాఖ సంస్థలో ఉన్న ఏరువ శ్యామల కు తెలియజేశారు. ఆవిడ సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి తన మానవతను చాటుకున్నారు.ఆమె దాతృత్వానికి మానవతా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వలజాక్షి చెన్నారెడ్డి పలువురు ఆమెకు అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు

## పోషన్ పక్వాడ మహోత్సవాలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సి డి పి ఓ బి సుశీల దేవి ఆధ్వర్యంలో ఈ నెల నుండి అనగా 8.4.25 నుండి 22.4.25 వరకు పోషన్ పక్వాడకార్యక్రమాలు జరుగును.అందులోభాగంగా పోషన్ భరోసా లో భాగంగా పోషకహర లోపం మ్యాపింగ్ డ్రైవ్ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతు న్నాయి. మార్కాపూర్ మున్సిపల్‌పరిధిలో కోడ్.నెంబర్ 29.30.31.అంగన్వాడీ కేంద్రాల లోని తల్లులను పిలిపించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరంపిల్లల బరువులు ఎంత బరువు ఉండాలి అనేదాని గురించి అవగాహన కల్పించడం జరిగినది. పిల్లల అందరికి బరువులు మరియు ఎత్తులు చూడడం జరిగినది మామూలుగా 34 మంది మందిలో ఒక్కరిని మాత్రమే గుర్తించడం జరిగింది బరువు తగ్గిన పిల్లవాడి గురించి తల్లికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది 1000 రోజులలో తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి అవగాహన కల్పించుట జరిగినది బడికి రాణి పిల్లలు వున్నారా అని గుర్తించడం జరిగింది.ఎక్కువ ప్రమాదం.ఉన్న.గర్భవతులకు.హెచ్బిటెస్ట్ యించుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి.ముఖ్య అతిథిగా 31 వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ పాల్గొన్నార్ను.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ బి సుశీలదేవి సూపర్వైజర్ ఎం బుజ్జి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పట్టాభి రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జంకె

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని రాజాజీ వీధిలో వెలసిన పట్టాభి రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయనకు ఆలయ అధ్యక్షులు రామమడుగు శ్రీనివాసులు దుశ్శాలువాతో పూలమాలవేసి సత్కరించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదులు అందజేసిన దేవస్థానం ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు ఈ కార్యక్రమంలో ట్రెజరీ సూర్య సురేంద్ర. రామ్ మడుగు తిరు నారాయణమూర్తి చెన్నకేశవ స్వామి దేవస్థానం అధ్యక్షులు పెనుగొండ కేశవరావుతంబి వెంకటేశ్వర్ రెడ్డి కొండయ్య పలువురు వ్యాపార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోదరుడు రామిరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలోఈ నెల 11 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి మరియు రథ సప్తమి కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోదరులు తెదేపా పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి. పాల్గొన్నారు.



## పులివెందులకు సాగు త్రాగు నీరు -సంక్షేమం అభివృద్ధి వైయస్ కుటుంబం తోనే సాధ్యం

### కూటమి నాయకులు నాటకాలు ఆడుతున్నారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల సాగు తాగు తాగునీరు సంక్షేమ అభివృద్ధి వైఎస్ కుటుంబంతోనే సాధ్యమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, పట్టణఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి కౌన్సిలర్ ఖాదర్ భాషాలుఅన్నారు. బుధవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాం లో 90 శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పులివెందుల అభివృద్ధి పనులు, జలజీవన్ మిషన్ వాటర్ ఇంటిగ్రేటెడ్ విధానం, క్రికెట్ స్టేడియం ను షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆగిపోయిన సిమెంట్ రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇప్పుడు కూటమి నాయకు లు నాటకాలు ఆడుతున్నారన్నారు. పులివెందుల ప్రాంతం లో వ్యవసాయం నీటి ఆధారిత పంటలు అయినఅరటి ,దానిమ్మ ,డ్రాగన్ హార్టికల్చర్ వైపు రైతులు వెళ్తున్నారంటే దానికి పులివెందుల ప్రాంతానికి సాగు నీళ్లు అందించిన ఘనత వైఎస్ కుటుంబానిదే అన్నారు.జలజీవన్ మిషన్ క్రింద త్రాగునీటి కోసం మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ద్వారా ఇంటి ఇంటికి నీరు సరఫరా చేసే పనులు 95 శాతం పూర్తి చేస్తే మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేయడానికి ఏడాది కావస్తున్నా పూర్తి చేయలేని దుస్థితి లో కూటమి ప్రభుత్వం ఉంది అన్నారు. కాంట్రాక్టర్ లు కాదు ప్రభుత్వమే ఇక్కడ ఉన్న స్టేడియం ను రద్దు చేసి నిధులు లేకుండా చేసి వాయల్పాడు లో ఏర్పాటు చేస్తున్న స్టేడియం కు స్ప్రింక్లర్ మోటార్ లు, మొత్తం మెటీరియల్ ను తరలించారు అన్నారు. నిరూపించడానికి వైఎస్ ఆర్ సీపీ సిద్ధం అన్నారు.రెండు సంవత్సరాలు కోవిడ్ వచ్చిన పులివెందుల అభివృద్ధిని కొనసాగించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు.కూటమి నాయకుల కు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు ఎన్ని రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేశారో చూపించాలి వారు డిమాండ్ చేశారు.పులివెందుల మోడల్ టౌన్ కు గానీ పులివెందుల మున్సిపాలిటీ కి గానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేసిన పాపాన కూటమి ప్రభుత్వం పోలేదు అన్నారు.పులివెందుల ప్రాంత అభివృద్ధి పైన చిత్తశుద్ధి తో ఉన్న కుటుంబం వైఎస్ కుటుంబం మే అని వారన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం మారిన నెల లోపే పాడా ఏజెన్సీ ని రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.కమీషన్ లు తీసుకొని కక్కుర్తి పడాల్సిన అవసరం వైఎస్ కుటుంబానికి లేదు అన్నారు. కొన్ని కోట్ల రూపాయలు సొంత నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేస్తున్న మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు.పులివెందుల ప్రాంతం అన్న ఇక్కడి ప్రజలు అన్న చంద్రబాబు కు విపరీతమైన కోపం ,కక్ష అందుకే మిగతా మునిసిపాలిటీ లకు నిధులు వెచ్చించిన పులివెందులకు మాత్రం శూన్యం అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా కనీసం ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు. అన్నిరంగాల వారిని మోసం చేసి కరెంట్ చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్ లు లేకుండా చేస్తాం అని బురిడీ కొట్టించి రైతులకు పెట్టుబడి సాయం, విద్యార్థులకు సరైన విద్య వసతులు, ఉద్యోగులకు బకాయిలు, నిరోద్యుగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి కొన్ని వేల కోట్లు అప్పులు చేస్తూ ఇప్పుడు మేక వన్నె పులి లా మారి ప్రజలని పట్టి పీడిస్తోంది కూటమి ప్రభుత్వం కాదన్నారు.

## చంద్రగిరిమండల సర్వసభ్య సమావేశం..!

ప్రజా భూమి, చంద్రగిరి







చంద్రగిరిమండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపీపీయం. హేమేంద్రకుమార్ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము బుధవారం నిర్వహించారు. ఈ సమావేశమునకు యం.పి. టి.సి. సభ్యులు, సర్పంచ్ లు, తహశీల్దార్ మరియు మండల స్థాయి అధికారులుసమావేశంలో పాల్గొన్నారు. ఈసమా వేశము నందు రెడ్డివారిపల్లి స్మశానము దగ్గర కరెంటు సమస్యవున్నది. పరిష్కరించవలసినదిగా సర్పంచ్ కోరారు, చంద్రగిరి పంచాయితీ నందు ప్రభుత్వస్థలాలు ఎక్కడెక్కడవున్నది తెలియజేయవలసినదిగా చంద్రగిరి సర్పంచ్ కోరారు. జాతీయ రహదారులందు వీధి దీపాలు వేయవలసి నదిగా అగరాల సర్పంచ్ కోరారు. చంద్రగిరి నందు -1,2 సచివా లయము నూతన భవనములను ప్రారంభించ వలసినదిగా యం.పి.టి.సి కోరారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ శిక్షణ ఇప్పించి మిషన్లు పంపిణీ చేస్తాము, మహిళలు అందరుదరఖాస్తు చేసుకోవలసినదిగా ఎ.పి.యం .తెలియ జేసారు అలాగే 8 రేషన్ షాపు డీలర్లు ఖాళీలు వున్నాయి. అదే క్యాటగిరికి సంబంధించిన వారు దరఖాస్తుచేసుకొనవలసినది గా తహసీల్దారు తెలియజేశారు. ప్రభుత్వం నుండి కాలనీ ఇండ్లు పూర్తి చేసుకొనుటకు గాను అధనంగా గృహాణికి 50,000 మంజూరు చేయడం జరగనది అని,హౌసింగ్ ఏఈ తెలియజేశారు. ఉపాది హామీ పధకం ద్వారా మామిడి మొక్కల పెంపకం కొరకు రైతులు ధరఖాస్తుచేసు కొనవలసినదిగాఏపీవోతెలియజేశారు.

## ఆక్రమణదారుల నుంచి చెరువును స్వాధీనం చేసుకోవాలి

### వారం లోపల సర్వే చేయకపోతే నిరాహార దీక్షకు కూర్చుంటాం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బీడు వారిన పొలాల్లో పచ్చని పైరు పంటలతో కళకళ లాడుతూ, రైతుల ముఖాల్లో చిరు నవ్వులు పూయాలనే సంకల్పంతో ఎవరో మహానుబావులు త్రవ్వించిన చెరువులను కాపా డాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరించడంతో నేడు ఆక్రమణ దారుల కబంద హస్తాలలో చిక్కుకుంది. వారం లోపల చెరువును ఆక్రమణదారులు నుండిసర్వేచేసి స్వాధీనం చేసుకొని పక్షంలో నిరాహారదీక్ష లకు పూనుకుంటామని రంగసముద్రం చెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీర చెంద్రాయుడు హెచ్చరించారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు ఆక్రమణ పై ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్న నీటిపారుదల శాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నారన్నారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 217 లో 46 ఎకరాలు, 226 లో 135 ఎకరాలు, 227.లో41 ఎకరాలు, 916లో 41 ఎకరాల చెరువును మొత్తం ఆక్రమించుకుని ఉన్నారన్నారు. తాను వాటిని తొలగించమని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, బద్వేలు ఆర్డిఓ, తహశీల్దార్ లకు ఆర్జీల రూపంలో రైతులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంత వరకు రెవెన్యూ, నీటిపారుదల అధికారులు చెరువు ఆక్రమణ పై ఎటువంటి చర్యలు తీసుకో లేదన్నారు.ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెరువు లో అక్రమంగా దొంగ పట్టాలు పొందిన వారందరి దొంగ పట్టాలు వాటిని జిల్లా కలెక్టర్ రద్దు చేయడం జరిగిందన్నారు. అధికారులు ఆక్రమణదారులాతో మిలఖత్ అయి కలెక్టర్ఆదేశాలు పాటించకపోవటమే కాకుండా ఇంతవరకు చెరువు ఆక్రమణ తొలగింపుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లలో స్పందన రాకుంటే రైతులతో కలిసి ఆయా కార్యాలయాల ఎదుట నిరాహారదీక్ష లకు కూర్చుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపట్టి చెరువు ఆక్రమణలను తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చెరువులో నీటి నిల్వను ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరంలో నీటి నిల్వ లేకపోవడం వలన బోర్లకు భూగర్భజలాలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టి రైతుల శ్రేయస్సు కొరకు పాటు పడాలని కోరారు. అదికారులు వెంటనే చర్యలు చేపట్టకపోతే మరో సారి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన యూపీ ప్రతినిధులు

## నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ కార్యక్రమం

ప్రజాభూమి, రామచంద్రపురం



కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ ప్రోగ్రాంలో నాలుగు రోజులు భాగంగా రెండవ రోజు తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో అనంతపురం, సత్య సాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించిన 46 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బుధవారం రామచంద్రపురం మండలం కుప్పంబాదురు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సుబ్రహ్మణ్యం రెడ్డి వరిలో ఏ గ్రేడ్ మోడల్, ఎన్ఎఫ్ లో వరి పంట విధానం, వరిలో రసాయనక పంట విధానాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రణాళికలు తయారు చేశారు. పంట పెరుగుదల, దృఢత్వం, తెగుళ్లు, వేరు వ్యవస్థ విధానాలపై 46 మంది సభ్యులు మూడు భాగాలుగా విడిపోయి పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ, రసాయనిక వ్యవసాయ మధ్య వ్యత్యాసాలను పరిశీలించారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని జాగృతి సేవా సంస్థ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మేనేజర్ విజయ్ అమ్మన్ నవర్ రెండు రోజులుగా తిరుపతి రూరల్ మండలం, రామచంద్రాపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి చర్చించి పద్ధతులు విధి విధానాలు తెలుసుకున్నారు. కుప్పం బాదురు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులను వారిద్వారా మహిళలకు అందించారు. ఉత్తర ప్రదేశ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా పాటిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విధివిధానాలను తమ రాష్ట్రంలో కూడా అవలంబించేలా ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీం లీడర్ ఉమయాన్, అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి, డి పి పి దివ్య, మండల టీం లీడర్ విమల, టీం లీడర్లు నేలమ్మ, నాంచారమ్మ,ఎం.టి రంగయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక నగరంలోని కస్తూర్బా మున్సిపల్ హైస్కూల్ లో బుధవారం విద్య శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి పిల్లలు ఏదో ఒక అవయవం లేక, భగవంతుడు చిన్నచూపు చూడడం వలన మాత్రమే వారు ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థులుగా గుర్తించబడ్డారన్నారు. ప్రత్యేక అవసరాలు తీర్చడంలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాదాపుగా జిల్లాలో 224 మంది విద్యార్థులకు దాదాపుగా 22 లక్షల ఖర్చు చేసి ఈరోజు సమగ్ర శిక్ష ద్వారా బ్రెయిన్ లిపి కిట్స్, సిపి చైర్స్, టీ.ఎల్ ఎం కిట్స్, ఇయర్ బర్డ్స్ మొదలైన ఆధునిక ఉపకరణాలని అందచేయడం ఎంతో సంతోషమన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులు కూడా ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుం దన్నారు. విద్యార్థులు శ్రీ అమృత రాయదుర్గం – బ్రెయిలీ లిపి కిడ్స్, శ్రీవాణి, అనంతపురం సిపి చైర్, శ్రీముసుందరి – టిఎల్ఎం కిడ్స్ మొదలైనవి అందజేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను ఉపయోగించు కోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, ఉపకరణాలు అందించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందరూ ఉపయోగించ ుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీమతి శైలజ, డిఈఓ ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు నరసింహులు, విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677